Classified Ads English / Telugu
• బహిరంగ ప్రకటనలు
• లీగల్ నోటీసులు
• ఉద్యోగ
• వ్యాపార
Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices
సెల్: 9247698676

Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

**రిపోర్టర్లు కావలెను...**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676



RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam


Classified Ads English / Telugu
• బహిరంగ ప్రకటనలు
• లీగల్ నోటీసులు
• ఉద్యోగ
• వ్యాపార
Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices
సెల్: 9247698676

# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA.L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 12 | సంచిక : 83 | గుంటూరు | శనివారం,జూలై 26, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12



## ఓబీసీల చరిత్రను ఆర్‌ఎస్‌ఎస్ చెరిపేసింది

- కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ
- ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారు
- దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారు
- 50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం

# అందరిలో చైతన్యం నింపేలా...



- కొన్ని కుటుంబాలను దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు
- 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో వెల్లడించిన సీఎం
- రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత
- ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలి
- ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలి

**అమరావతి**

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు...శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా... మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం - మిగతా3లో



## సారథ్యం పేరిట ఏపీ వ్యాప్తంగా జిల్లాల పర్యటన

- వైకాపా హయాంలో జరిగిన కుంభకోణాల బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాజధాని నుంచి అన్ని ప్రాంతాలకు అనుసంధానం ఉండేలా రహదారులు, రైల్వే కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకుంటోంది
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

## ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది



- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్
- యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలి
- యుద్ధ సామర్థ్యాన్ని పెంపుదించుకోవడానికి ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా చాలా అవసరం

## ఆరు నూరైనా.. మూడేళ్లలో అమరావతి పూర్తి



- మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు నిర్మించి వసతులు కల్పిస్తాం
- గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది
- ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది
- మీడియాతో మంత్రి నారాయణ

## చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?

- ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై వైఎస్ షర్మిల విమర్శలు
- చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్.
- ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు
- ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట.



## సింగపూర్‌లో చంద్రబాబుకు ఏం పని?

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్
- పేద, మధ్య తరగతి ప్రజలకు వ్యతిరేకమైన ప్రభుత్వం
- వారి కష్టాలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు
- పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఎగ్గొట్టి సింగపూర్ ట్రిప్పులు తిరుగుతున్నారు
- "చంద్రబాబు సింగపూర్‌ని మరిచిపోలేకపోతున్నారు
- ఆయనకు, అసెండాస్‌తో ఉన్న సంబంధం ఏంటో బయట పెట్టాలి?.



**తాడేపల్లి**

చంద్రబాబుది బ్రెయిన్ లెస్ గవర్నమెంట్ అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మండిపడ్డారు. పేద, మధ్య తరగతి ప్రజలకు వ్యతిరేకమైన ప్రభుత్వం అంటూ దుయ్యబట్టారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వారి కష్టాలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఎగ్గొట్టి సింగపూర్ ట్రిప్పులు తిరుగుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు సింగపూర్‌ని మరిచిపోలేకపోతున్నారు. ఆయనకు, అసెండాస్‌తో ఉన్న సంబంధం ఏంటో బయట పెట్టాలి?. నారా లోకేష్ విద్యా వ్యవస్థను నాశనం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారు. - మిగతా3లో



## భారత్‌లో తొలి హైడ్రోజన్ కోచ్ పరీక్ష విజయవంతం

- హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ఈ రైళ్లు.. కాలుష్యాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.
- పర్యావరణానికి హానికరం కాని, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు భారత్ అడుగులు వేస్తోంది
- ఇది భారతీయ రైల్వేను మరింత టెక్నాలజీ పరంగా అభివృద్ధి చేయడంతో ముందడుగు పడింది

# పీ-4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

- 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారు
- మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలి
- బీసీ హాస్టళ్ల మెరుగుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



**అమరావతి**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ-4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు... 20 శాతం మంది పేదలను - మిగతా3లో

## మూడురెట్లు నింగిలోకి శాటిలైట్లు.. త్వరలో నాసా ఉపగ్రహాన్ని ప్రయోగిస్తాం

- ప్రస్తుతం భారత్‌కు చెందిన శాటిలైట్లు ప్రస్తుతం 55 ఉన్నాయి
- 2040 నాటికి భారత్ స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాల పరంగా ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా ఉంటుంది
- భారత్ 2035 నాటికి పూర్తిస్థాయిలో అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తుంది
- ఇస్రో చైర్మన్ వీ నారాయణన్



# సంపాదకీయం

## టీచర్ల బదిలీలు ఇంకెప్పుడు?

గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు లేక ఉపాధ్యాయులు ఉన్నా విద్యార్థులు లేక అనేక పాఠశాలలు మూతపడ్డాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేయడం, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కలిపించడం, ఎప్పుడులేని విధంగా వేసవి సెలవుల్లోనే ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను సరఫరా చేయడం, పాఠశాలలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ఉచితంగా కరెంటు సరఫరా చేయడంతో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల రూపు రేఖలు మారిపోయి అనేక మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2025 –26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు ప్రశ్నార్థకంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేయనున్నట్లు సీనియారిటీ లిస్టులను తయారు చేశారు. కొంతమంది సీనియర్ ఉపాధ్యాయులు బదిలీలు చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరడంతో పదోన్నతుల విషయంలో అధికారులు డోలాయమానంలో పడ్డారు. ముందు పదోన్నతులు ఇవ్వడంతో జూనియర్‌లకు మంచి పోస్టింగ్‌లు దక్కి సీనియర్‌లకు అన్యాయం జరుగుతుందని సీనియర్ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలకు నేడో రేపో నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ఎలక్షన్ కోడ్ వలన ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు జరగడం అసాధ్యం అని అంటున్నారు. కేంద్రప్రభుత్వం జనగణన కోసం ఉత్తర్వులు జారీ చేయడంతో 2027 వరకు బదిలీలు, పదోన్నతులు జరగడమనేది అసంభవం అంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 (ఎన్.ఇ.పి) ప్రకారం 5o3o3o4 విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుండడంతో నూతన విద్యా విధానం 2020 అమలు చేస్తే పదోన్నతులు ఏ విధంగా ఇస్తారో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ అంటూ అదనంగా ఉన్న ఉపాధ్యాయులను జిల్లా పరిధిలో బదిలీలు చేసుకోవడానికి జిల్లా కలెక్టర్‌లకు అధికారులు ఇవ్వడంతో బదిలీలకు బ్రేక్ పడినట్టే అని అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియను ప్రారంభిస్తే నెల, నెల పదిహేను రోజులు పడుతుందని కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు వక్రభాష్యం చెబుతున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించిన తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వారం రోజుల్లో పూర్తి చేయవచ్చని అంటున్నారు.

కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు కావాలనే ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు ఆటంకం కలిగిస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఉపాధ్యాయులు అంటున్నారు. గత పదిహేను, ఇరవై సంవత్సరాలుగా ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పదోన్నతులు వస్తాయని ఆశపడుతున్న సమయంలో ఆటంకాలు కలిగించడం శోచనీయమని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు లేక ఉపాధ్యాయులు ఉన్నా విద్యార్థులు లేక అనేక పాఠశాలలు మూతపడ్డాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేయడం, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కలిపించడం, ఎప్పుడులేని విధంగా వేసవి సెలవుల్లోనే ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను సరఫరా చేయడం, పాఠశాలలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ఉచితంగా కరెంటు సరఫరా చేయడంతో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల రూపు రేఖలు మారిపోయి అనేక మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు. కొన్ని జిల్లాలలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తి అయ్యాయి అనే బోర్డులు పెట్టిన స్థానిక నాయకుల నుండి, శాసన మండలి, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర మంత్రుల నుండి ఐఎఎస్, ఐపిఎస్ ఉన్నతోన్నత అధికారుల నుండి ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం సిఫారసు లేటర్‌లు తేవడం ఫోన్‌లు చేయించడం చేస్తున్నారు. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు బాసర, మహబూబ్‌నగర్‌లలో గల ఐఐఐటి (త్రిపుల్ ఐటి) లలో సీట్లను కేటాయించడం, పాలిటెక్నిక్ కళాశాలలలో సీట్లను కేటాయించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖలకు మంత్రులను కేటాయించి విద్యా శాఖ స్వయంగా పర్యవేక్షించడంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్ లలో సమస్యలను సులభంగా గుర్తించి పరిష్కరించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. గత దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి, నిర్లిప్తతకు గురైన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడిన పడడంతో పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన, ఇబిసి వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో బి.సి.రెసిడెన్షియల్, ఎస్‌సి రెసిడెన్షియల్, ఎస్‌టి రెసిడెన్షియల్, మైనారిటీ రెసిడెన్షియల్ అంటూ ప్రయివేటు బిల్డింగ్‌లలో ప్రారంభించి విద్యార్థులకు కుల, మత పరంగా విడదీసేవారు. తెలంగాణ రేవంత్ సర్కార్ 2025–26 విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లను సొంత భవనాలలో ప్రారంభించి కుల, మతాలకు అతీతంగా నాణ్యమైన విద్యను ఆటపాటలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రారంభించింది. – తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో భాష (తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ) మిగతా దేశీయ భాషలను బోధించే ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటూ శ్రమ దోపిడీకి, వెట్టి చాకిరీకి గురయ్యారు.

గత ప్రభుత్వం భాష పండితులకు పదోన్నతులు ఇస్తున్నట్లు శాసన మండలి ఎన్నికలు రాగానే జిఓలు ఇవ్వటం, శాసన మండలి ఎన్నికలు పూర్తి కాగానే అటుకు ఎక్కించి మోసం చేయడం, మూడు, నాలుగు సార్లు చేసి పదోన్నతులు పదవీ విరమణ వరకు రావనే నిరాశ, నిస్పృహలకు గురి అయిన భాష పండితులకు పదోన్నతులు కల్పించి నూతన ఉత్సాహాన్ని నింపింది. గతంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు భాష పండితుల న్యాయమైన కోరిక అయిన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేయడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1/2005 ఆక్ట్ తీసుకొని వచ్చి భాషా పండితులకు అన్యాయం చేసింది. ప్రజాపాలన, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ముఖ్యంగా భాష పండితుల సమస్యలను పరిష్కరించే రేవంత్ సర్కార్ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా నోషనల్‌గా ఇస్తూ 1/2005 ఆక్ట్ ను రద్దు చేసి భాష (తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ మిగతా దేశీయ భాషలు) లను బోధించే ఉపాధ్యాయులకు న్యాయం చేస్తారనే పూర్తి నమ్మకంతో, ఆశతో వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు మార్గదర్శకాలు విడుదల చేసి జీరో సర్వీస్ కింద సర్వీస్ పరిగణించాలని, స్థానిక ఎన్నికలకు ముందే వారం, పది రోజుల్లో పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరూ కోరుతున్నారు.

# చేనేతకు ప్రగడ కోటయ్య చేయూత

భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. ఆలాంటి చేనేత రంగానికి, కార్మికులపై జరిగిన నిర్లక్ష్యం, నిరాదరణ గురించి అనునిత్యం తపించిన చేనేత నాయకుడు ప్రగడ కోటయ్య. చేనేత కార్మికులను సంఘటితం చేసి, అహరహం ఎన్నో పోరాట రూపాలలో ప్రత్యక్షంగా పాల్గొని, వారి ఆత్మ బంధువు గా వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన నేత ఆయన. ప్రగడ కోటయ్య గుంటూరు జిల్లా, నిడుబ్రోలులో చేనేత వృత్తిగా గల ప్రగడ వీరభద్రుడు, కోటమ్మ దంపతులకు 1915, జూలై 26న జన్మించాడు. 1931లో ఎస్ఎస్ఎల్సి స్కూలు ఫైనల్ ప్యాసయ్యాడు. కొంతకాలం బాపట్ల తాలూకా బోర్డులో ఉపాధ్యాయుడుగా చేసాడు. ఆక్స్ ఫర్డు విశ్వ విద్యాలయంలో భారతీయ చేనేత పరిశ్రమ పై పరిశోధన జరిపిన ఆచార్య ఎన్ జి రంగా సలహా మేరకు మద్రాసు లోని టెక్స్టైల్స్ ఇన్స్టిట్యూట్ చదివి అక్కడ సూపర్వైజర్ పని చేసాడు. 1935లో ఏర్పడిన మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రా మికుల సహకార సంఘంలో ప్రొడక్షన్ ఇన్చార్జిగా ఉద్యోగంలో చేరి సర్కారు జిల్లాల్లో ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు విశేషంగా కృషి చేశాడు. 1952 నుంచి 1962 వరకు రెండు పర్యాయాలు, తర్వాత 1957 నుంచి 1972 వరకు ఎమ్మెల్యేగా, 1974 నుంచి 1980 వరకు ఎమ్మెల్సీగా ఉన్నాడు. అనంతరం 1990 నుంచి 1995లో మరణించేంత వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నాడు. 1974 నుంచి 1978 వరకు పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేసాడు. 1945లో ఏర్పడిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడు. 70వ జన్మదినం సందర్భంగా చీరాలలో జరిగిన సభలో ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి, ఇతడికి 'ప్రజాబంధు' బిరుదునిచ్చి సత్కరించారు. కోటయ్య మరణాంతరం రాష్ట్ర ప్రభుత్వం వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు ప్రగడ కోటయ్య పేరు పెట్టింది. మెడికల్ సెలక్షన్ కమిటీ సభ్యుని గా, ప్రదేశ్ కాంగ్రేశ్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఆంధ్ర విశ్వ విద్యాలయం సెనేట్ సభ్యునిగా పదవీ బాధ్యతలు సమర్థ వంతంగా ప్రగడ కోటయ్య నిర్వహించారు. 1937 జూన్లో నిడుబ్రోలులో గుంటూరు జిల్లాలో ఎన్.జి.రంగా, తాడిపర్తి శ్రీకంఠం, దామెర్ల రమాకాంతరావు, రామనాథం రామదాసు, పెండెం వెంకట్రాములు మొదలైన ప్రముఖ నాయకులు పాల్గొన్న చేనేత మహా సభను వెనుక వుండి నడిపించింది ప్రగడ కోటయ్యే. అప్పటి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి సి. రాజగోపాలా చారి ముఖ్య అతిథిగా గుంటూరులో చెన్న రాష్ట్ర చేనేత మహాసభ వెనక కృషి ఆయనదే. 1941లో బ్రిటిష్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేనేత రంగం స్థితిగతులను అధ్యయనం చేసేందుకు నియమిత థామస్ కమిటీని కోటయ్య గుంటూరు జిల్లాకు ఆహ్వానించి వంద పేజీల మెమొరాండాన్ని అందజేశాడు. చేనేత పారిశ్రామికులకు చాలినంత నూలు సరఫరా చేయాలని, నూలు ధరలు అదుపులో పెట్టాలని, నూలు ఎగుమతులు ఆపాలని నినదిస్తూ ఆందోళనలు చేపట్టాడు. 1950 వరకు పరిస్థితులలో మార్పు రాలేదు. దాంతో చేనేత కాంగ్రెస్ సమర శంఖం పూరించింది. అన్ని జిల్లాల్లో ఆకలి యాత్రలు, సత్యాగ్రహాలు పెద్దఎత్తున చేపట్టాడు. అయినా ఫలితం రాలేదు. దాంతో మద్రాసు నగరంలో 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30 వరకు 75 రోజుల పాటు కోటయ్య సత్యాగ్రహం నడిపాడు. దాదాపు పదివేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నాడు. 75 రోజుల అనంతరం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి హరేకృష్ణ మెహతాబ్ మద్రాసు వచ్చి చేనేత కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపాడు. మంత్రి ఇచ్చిన హామీలతో సత్యాగ్రహాన్ని విరమించాడు. 1952 మద్రాసు శాసనసభ ఎన్నికల్లో ప్రకాశం పంతులు, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థిగా చీరాల నియోజకవర్గం నుంచి పోటీచేసి ఎన్నికయ్యాడు. శాసన సభలో కోటయ్య వాక్పటిమను చూసిన ఆనాటి ముఖ్యమంత్రి రాజాజీ, కాంగ్రెసు పార్టీలో చేరితే మంత్రి పదవి అప్పగిస్తానని చెప్పినా, కోటయ్య నైతిక విలువలకే ప్రాముఖ్యతనిచ్చి ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించిన నిస్వార్థ నేత. 1953 తర్వాత చేనేత వర్గాల ప్రయోజనాల కోసం రేపల్లెలో సత్యాగ్రహం చేపట్టాడు. ఫలితంగా జైలు శిక్ష అనుభవించాడు. కనుంగో కమిటీ సిఫార్సులకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమించాడు. చేనేత కార్మికులకు ప్రయోజనం కలిగిం చేందుకు సహకార సంఘాలు ఒక మార్గంగా నమ్మాడు. చేనేత రంగంతో పాటు రైతులు, జిన్నింగ్, స్పిన్నింగ్, కాంపోజిట్ మిల్లులపై ఆమూలాగ్రం అధ్యయనం చేశాడు. ఆయన హయాం లోనే



రామ కిష్టయ్య సంగన భట్లు...

ఆంధ్ర ప్రాంతంలో ఆనాడు 200 పైగా నూతన చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసారు. అసంఘటితంగా ఉన్న చేనేత రంగం అభివృద్ధికి వారు నేసి బట్టలకు సరైన గిట్టుబాటు ధర లభించడానికి కోటయ్య కృషి చేసాడు. చీరాల వద్ద 17 వేల ఎకరాలకు పైగా బంజరు భూములను పేదలకు పంపిణీ చేసే విషయంలో చీరార సముద్ర తీర ప్రాంతంలో సేద్యపు నీటి సౌకర్యం కల్పించడంలో చీరాల, నెల్లూరు, రాజమండ్రి పట్టణాలలో సహకార నూలు మిల్లులు ఏర్పాటు చేయడంలో కోటయ్య కృషి మరవ లేనిది. భారత ప్రభుత్వ చేనేత రంగ ప్రతినిధిగా శ్రీలంక, బ్రిటన్, చైనా, హాంకాంగ్ తదితర దేశాలు సందర్శించాడు. కోటయ్య 1995 నవంబర్ 26న మరణించాడు.

# గోరా జీవిత సర్వస్వం హేతువాదం

హేతువాదం అనే తాత్విక విధానాన్ని విశ్వసించి అనుసరించే వారిని హేతువాదులు అంటారు. హేతువు అంటే కారణం అని అర్థం. ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా విశ్వసించకుండా దానికి కారణాలను అన్వేషించడం లేదా ఆరా తీయడాన్ని హేతువాదం అంటారు. జ్ఞానానికి లేదా ఋజువుకు "హేతువు" లేదా "కారణం" అనేది మాత్రమే నమ్మదగిన ఆధారం అని భావించే తాత్విక ధోరణిని హేతువాదం అంటారు. హేతువాదానికి శాస్త్రీయ దృక్పథం పునాది. మానవుడే కొలమానం, మనిషి అన్నిటికీ మూలం అనే మూలసూత్రాలతో హేతువాదం ఆవిర్భవించింది. గోరా'గా ప్రసిద్ధులైన గోపరాజు రామచంద్రరావు నాస్తికుడిగా, హేతువాదిగా, గాంధేయవాదిగా తెలుగు వారందరికీ సుపరిచితులు. ఆయన దృష్టిలో ఆస్తికత, హేతువాదం రెండు భిన్న ధ్రువాలు. నేటి సమాజంలో అగ్ర, నిమ్న జాతులనే వర్ణ బేధాలు, అంధ విశ్వాసాలు పెరగటానికి ఆస్తికతే కారణం అని ఆయన గట్టి నమ్మకం. మానవులందరూ ఒకటే అన్న భావం పెరగాలంటే, అది ఒక్క నాస్తికవాదం వల్లనే సాధ్యమని విశ్వసించి, నాస్తికభావాల ప్రచారం కోసం తన జీవితమంతా వెచ్చించారు గోరా. పెళ్ళికి ముందే సెక్స్ పై అవగాహనలు, కుటుంబ నియంత్రణ, వీటితో పాటు అప్పటి తెలుగు సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తెచ్చిపెట్టిన ఘనత గోరాదే. గోరా ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న ఛత్రపూర్ అనే కుగ్రామంలో, 1902, నవంబరు 15 న ఉన్నతకుల హిందూ కుటుంబంలో వెంకట సుబ్బారావు, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్యాభాసం పూర్తిచేసిన తర్వాత 1913లో పిఠాపురం రాజా కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. 1920లో పిఠాపురం రాజా అనుబంధ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గోరా, అప్పుడే ప్రారంభమౌతున్న సహాయ నిరాకరణోద్యమంలో కాలూనారు. 1922లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వృక్షశాస్త్రంలో బి.ఏ చేశారు. రామచంద్రరావు వృక్ష శాస్త్రంలో డిగ్రీ చదివి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అదే శాస్త్రంలో మాస్టర్ డిగ్రీలో ఉత్తీర్ణుడయ్యారు. 1922 లో సరస్వతిని ఆమె 10 ఏళ్ళ ప్రాయంలోనే వివాహం చేసుకున్నారు. మధురలోని మిషన్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ప్రత్తి పరిశోధనా సహాయకుడిగా, తర్వాత కొలంబోలోని ఒక కళాశాలలో జీవశాస్త్ర అధ్యాపకునిగా, 1928లో కాకినాడ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. తాను నడిచే మార్గం తండ్రికి ఇష్టం లేకపోవడంతో 1928 లో భార్య, పిల్లలతో ఇంటిని వదిలేసి వచ్చారు. స్వతంత్ర భావాలుగల గోరా ఎక్కడా ఉద్యోగంలో నిలువలేక పోయారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వపు జైళ్లలో కఠిన శిక్షలు అనుభవించారు. గోరా అనేక రచనలను చేశారు. సంఘం, ఆర్థిక సమత అనే పత్రికలను నడిపారు. వర్ణవ్యవస్థ, అంటరానితనం మీద తన యుద్ధాన్ని ప్రకటించిన గోరా 1940 లోఆయన భార్యతో కలసి నాస్తిక కేద్రాన్ని, కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించారు. దేశస్వాతంత్ర్యం సందర్భంగా, 1947 లో, కేంద్రాన్ని విజయవాడకు తరలించారు. 1944లో మహాత్మా గాంధీ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రెస్ ఆర్గనైజర్‌గా అలహాబాద్, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుని గానేకాక, సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢ నమ్మకాల నిర్మూలనకు, ప్రజల్లో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ దానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కుల, మత తత్వాల నిర్మూలనకు అనితర కృషి గోరా సల్పారు.

గాంధీతో నాస్తికత్వంపై చర్చలు జరిపి, అస్పృశ్యతా నిర్మూలన కోసం కృషి చేసారు. దళితుల దేవాలయ ప్రవేశాన్ని, సమష్టి భోజనాలను, వివాహాలను విస్తృతంగా ఆయన నిర్వహించారు. ఆయనకు తొమ్మిది మంది సంతానం. సంతానానికి ఆయన సందిర్భోచితంగా పేర్లు పెట్టారు. ఉప్పు సత్యాగ్రహం కాలంలో పుట్టినందున లవణం, భారతీయులు చట్టసభలలో నిలిచి గెలిచిన కాలంలో పుట్టినందున విజయం, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పుట్టినందున ఒక కుమారునికి సమరం, మరొక కుమారునికి నియంత. తొమ్మిదవ సంతానానికి నౌవ్ గా పేర్లు పెట్టారు. హిందీ భాషలో నౌవ్ అంటే తొమ్మిది అని అర్థం. కుమార్తెలు మనోరమ, మైత్రి, విద్య. గోరా 25 ఏళ్ళ వయసు వరకు అస్తికుడే. తరువాత నాస్తిక సిద్ధాంతాలతో జీవితాంతం కృషి సల్పిన గోరా జీవితమే ఒక ఆదర్శం. ఆయన తన భార్యకి గర్భం వచ్చిన ప్రతిసారీ గ్రహణ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెను బయటకి తీసుకొని వెళ్లి తిప్పేవారు. గ్రహణం సమయంలో గర్భిణులు బయట తిరిగినంత మాత్రాన పుట్టబోయే పిల్లలకు గ్రహణం మొర్రి రాదు, అని నిరూపించటానికి. గోరా తన సంతానం అందరికీ, వారివారి అభీష్టం మేరకు, వర్ణాంతర వివాహాలు 'నాస్తిక పద్ధతిలో' జరిపించారు. ప్రముఖ కవి, దళిత కులానికి చెందిన గుర్రం జాషువా కూతురైన హేమలతను, తన కుమారుడైన లవణంకు వివాహం జరిపించిన ఆదర్శవాది గోరా. చెప్పింది చేసి చూపించిన మహనీయుడు ఆయన. 1970 లో బోస్టన్ లోనూ,1974లో హాలండ్ లోని ఆంష్టర్డాంలో జరిగిన అంతర్జాతీయ హ్యూమనిష్టు మహాసభలలో గోరా పాల్గొన్నారు. తెలుగులో ఒక వార పత్రిక 'సంఘం' ను స్థాపించి, దాని ద్వారా తన ఆశయాలను, లక్ష్యాలను ప్రజలలో విశేషంగా ప్రచారం చేశారు. గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, నాస్తిక ఉద్యమ నాయకుడు, హేతువాది అయిన గోరా, 26 –07 –1975 న విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో ప్రసంగిస్తూ మరణించారు. గోరా శతజయంతి సందర్భంగా 2002 లో భారత ప్రభుత్వం, తపాలా బిళ్ళను విడుదల చేసింది. నాస్తికత్వం (దేవుడు లేడు), దేవుని పుట్టు పూర్వోత్తరాలు, జీవితం నేర్పిన పాఠాలు, నేను నాస్తికుడిని, సృష్టి రహస్యం, సంఘ దృష్టి, ఆర్థిక సమానత్వం, నాస్తికత్వం – ప్రశ్నోత్తరాలు, నాస్తికత్వం – ఆవశ్యకత తదితర రచనలు చేశారు. ఆయన కోడలైన శ్రీమతి హేమలతా లవణం తన తండ్రి జాషువా రచనలను వెలుగులోకి తెస్తూ, మామగారైన గోరా స్థాపించిన 'నాస్తిక కేంద్రాన్ని' కూడా సమర్థవంతంగా నడిపారు. ఆమె కూడా 19 –03 – 2008 న నాస్తికకేంద్రం, విజయవాడలోనే మరణించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వంపై ఊహాగానాలు!?

భారత రాజ్యాంగ వ్యవస్థలో రెండవ అగ్ర పదవి అయిన ఉపరాష్ట్రపతి స్థానం, రాజ్యాంగబద్ధమైన గౌరవం, పార్లమెంటరీ బాధ్యతల సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తుంది. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటరీ వ్యవస్థను సమర్థంగా నడిపించే బాధ్యత ఈ పదవికి ఉంటుంది. జూలై 21, 2025న జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేయడంతో, ఆయన ఉత్తరాధికారిగా ఎవరు బాధ్యత చేపడతారన్న అంశం ఇప్పుడు దేశ రాజధానిలో రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా, బీజేపీ ఈ ఎంపికను వ్యూహాత్మకంగా ఉపయోగించుకునే అవకాశం ఎక్కువ. విపక్షాలైతే దీనిని రాజకీయ నైతికత, సామాజిక సమతుల్యత, ప్రాతినిధ్య విలువలతో కూడిన అంశంగా చూడాలని ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు ప్రముఖుల పేర్లు వినిపిస్తూ రాజకీయ చర్చలకు తావిస్తున్నాయి. ఈ జాబితాలో ముందుగా వినిపిస్తున్న పేరు హరివంశ్ నారాయణ్ సింగ్‌ది. బీహార్‌కు చెందిన హరివంశ్ పాత్రికేయ రంగంలో రాణించి, 2014లో జేడీయూ తరపున రాజ్యసభకు ఎన్నికై, 2018లో డిప్యూటీ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. ఆయన విధి నిర్వహణలో తటస్థత, నిబద్ధత స్పష్టంగా కనిపించాయి. అధికార పక్షానికి అనుకూలంగానూ, విపక్షాలకు ఆమోదయోగ్యంగానూ ఉండేలా వ్యవహరించిన ఆయనను మళ్ళీ ఎంపిక చేయాలన్న సూచనలు బీజేపీలో ఉన్నట్లు సమాచారం. దీంతో పాటు బీహార్ సీఎం నితీశ్ కుమార్ పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ఎన్డీఏ పునఃసంఘటనలో ఆయన పాత్ర కీలకం కావడంతో, ఆయనను ఉపరాష్ట్రపతిగా ప్రతిష్ఠించడం ద్వారా బీజేపీ, బహుళదళ వ్యూహానికి సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నం చేయవచ్చునని భావిస్తున్నారు. ఆయన పరిపాలనా అనుభవం, లౌకిక రాజకీయ చాతుర్యం ఈ స్థానానికి అర్హతను ఇచ్చే అంశాలు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పేరు కూడా సమీక్షనలో ఉంది. విద్యార్థి ఉద్యమాల నుండి కేంద్ర మంత్రిగా ఎదిగి, ఆర్టికల్ 370 రద్దు తరువాత కాశ్మీర్‌లో పరిపాలనను స్థిరపరిచిన ఆయనకు రాజ్యాంగ నిబద్ధతపై ఉన్న పట్టుదల గుర్తించదగ్గది. ఆయన ఎంపిక అంటే రాజ్యాంగ పునరుద్ధరణ పట్ల కేంద్ర ప్రభుత్వం చూపే స్పష్టతకు సంకేతంగా తీసుకోవచ్చు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరు కూడా ప్రచారంలోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ బీజేపీ వేదాంతి రాజకీయ నాయకుడు ముఖ్యమంత్రి, కేంద్ర హోంమంత్రి, రక్షణ శాఖ మంత్రి హోదాల్లో అనేక బాధ్యతలు నిర్వహించారు. అయితే ప్రస్తుతం ఆయన దేశ భద్రతకు కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నందున, ఉపరాష్ట్రపతి స్థానానికి వెళ్ళే అవకాశం తక్కువగా ఉందన్న అభిప్రాయాలు ఉన్నాయి. తెలంగాణ నుంచి బీజేపీ సీనియర్ నాయకుడు బండారు దత్తాత్రేయ పేరు కూడా చర్చనీయాంశంగా మారింది. సామాజిక న్యాయం, దక్షిణాది ప్రాతినిధ్యం, బలమైన పార్టీ నిబద్ధతకు ప్రతీకగా ఆయన పేరు నిలుస్తుంది. క్షేత్రస్థాయి కార్యకర్తగా మొదలై కేంద్ర మంత్రిగా ఎదిగిన ఆయన, హర్యానా గవర్నర్‌గా పరిపాలన నిర్వహించిన అనుభవం కలిగిన నాయకుడు. ఆయన ఎంపిక బీజేపీకి దక్షిణాదిలో మరింత స్థిరతను, సామాజిక సంకేతాలను ఇచ్చే అవకాశముంది.

ఈ నేపథ్యానికి మరొక విలక్షణతను జోడించే పేరు రాం మాధవ్‌ది. ఆర్ఎస్ఎస్ పూర్వ ప్రచారక్‌గా, బీజేపీలో ముఖ్యమైన వ్యూహకర్తగా, విదేశాంగ, జాతీయ భద్రత రంగాలపై అవగాహన కలిగిన రాజకీయ విశ్లేషకుడిగా రాం మాధవ్ ప్రసిద్ధి. ఆయనలో ఉన్న సిద్ధాంతపరమైన నిబద్ధత, అంతర్జాతీయ అనుభవం, అభ్యుదయ ఆలోచనల కలయిక బీజేపీకి ఒక కొత్త తరహా ఉపరాష్ట్రపతి రూపాన్ని ఇవ్వగలదు. పార్టీలో మేధావి వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్న అవసరాన్ని ఈ ఎంపిక తీర్చగలదన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. ఈ సమీక్షలో ఏ అభ్యర్థిని బీజేపీ ఎంపిక చేస్తుందన్నదే ప్రధాన ప్రశ్న. పార్టీ తన సాంస్కృతిక, రాజకీయ లక్ష్యాలకు అనుగుణంగా ు సామాజిక సమతుల్యత, ప్రాదేశిక సమన్వయం, రాజ్యాంగ నిబద్ధత, పార్టీకి విశ్వసనీయత ు ఈ నాలుగు మూల్యాల మధ్య సమతుల్యాన్ని సాధించే విధంగా నిర్ణయం తీసుకుంటుందా? లేక గుణాత్మక చరిత్రను, ప్రస్తుత రాజకీయ వ్యూహాలను దృష్టిలో ఉంచుకుంటుందా? ఈ ఎన్నికలోనూ రాష్ట్రపతి ఎన్నికల మాదిరిగానే నామినేటెడ్ సభ్యులు మినహాయించి, లోక్‌సభ–రాజ్యసభ ఎంపీలు ఓటు వేస్తారు. ఎన్డీఏకు ఉన్న మెజారిటీ దృష్ట్యా, వారి అభ్యర్థికే విజయం ఖాయమని భావించవచ్చు. గతంలో భైరోసింగ్ శేఖావత్ వంటి వృద్ధ నాయకుడికి గౌరవం తెలిపిన బీజేపీ, హమిద్ అన్సారీ ద్వారా మైనారిటీ ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహించిన సందర్భాలు ఉన్నాయి.

ఇప్పుడు హరివంశ్ అయితే తటస్థతకు సంకేతం, నితీశ్ అయితే బహుళదళ మైత్రికి, మనోజ్ సిన్హా అయితే రాజ్యాంగ పునర్నిర్మాణానికి, దత్తాత్రేయ అయితే సామాజిక న్యాయానికి, రాం మాధవ్ అయితే మేధావి రాజకీయ వ్యూహానికి ప్రతీకగా నిలవగలరు. ఈ పదవికి ఎవరైతే వస్తారో, వారు భారత రాజ్యాంగ గౌరవాన్ని, పార్లమెంటరీ వ్యవస్థ విలువలను నిలబెట్టే విధంగా బాధ్యత నిర్వహించాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారు. "ఎవరు ఉపరాష్ట్రపతి?" అన్న ప్రశ్న ఇప్పుడు ఒక రాజ్యాంగ పదవి ఎంపికకు మించిన అర్థాల్ని సంతరించుకుంటోంది. అది దేశ రాజకీయ దిశకు, ప్రాధాన్యాలకు, ప్రాతినిధ్య సంకేతాలకు అద్దం పట్టే ప్రశ్న. సమాధానం కోసం దేశం ఆత్రుతగా ఎదురుచూస్తోంది.

# కమనీయ చిత్రాల సృషికర్త

చిత్రకళా ప్రపంచంలో ఆయన ఓ మహా వృక్షం. చిత్రకళకు ఎనలేని కీర్తిని ఆర్జించిన పెట్టిన అద్భుత కళాకారులు ఆయన. ఆయనే భారతీయ సాంప్రదాయ చిత్ర లేఖనంలో అద్భుతాలు సాధించిన చిత్ర లేఖకులు కొండపల్లి శేషగిరి రావు. తెలుగు చిత్రకళను అంతర్జాతీయ వేదికపై ఆవిష్కరించి, విశ్వ వ్యాపితం చేసిన గొప్ప కళాకారులు శేషగిరిరావు. కొండపల్లి శేషగిరి రావు (జనవరి 22, 1924 – జూలై 26, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుప్రసిద్ధ చిత్రకారులైన కొడపల్లి శేషగిరి రావు 1924 జనవరి 22 న వరంగల్ జిల్లా, పెనుగొండ గ్రామంలో ఒక బ్రాహ్మణ భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి, పరిసరాల శిల్ప కళా సౌందర్యాన్ని, ఆయా దృశ్యాల నుండి స్ఫూర్తిపొంది తన మనో ఫలకంపై ముద్రించుకుని, సుదీర్ఘ, సునిశిత అధ్యయనంతో కొన్ని వందల చిత్రాలకు ఆయన జీవం పోశారు. చిన్నతనం లోనే ఆయనలోని సృజనాత్మకతను పరిశీలించిన ఆ పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ దీనదయాళ్ ఆనాడే కొండపల్లి గొప్ప కళాకారుడవుతాడని గ్రహించారు. ప్రోత్సహించారు. బెంగాల్, శాంతినికేతన్ లో చిత్రలేఖనం అభ్యసించి, జె ఎన్ టి యు ఫైన్ అర్ట్స్ కళాశాలలో అధ్యాపక వృత్తి చేపట్టారు. అయితే ఆయన చిత్రలేఖనా ప్రస్థానం అప్రతి హతంగా సాగింది. భారతీయ ఇతిహాస అంశాలను చిత్రించడంలో శేషగిరిరావు పట్టు సాధించారు. ఆయనది అందె వేసిన చేయిగా మలుచు కున్నారు. అజంతా, ఎల్లోరా గుహాల చిత్రాలను (తిరిగి) గీసిన చిత్రకారుడు జలాలుద్దీన్ ద్వారా కొన్ని మెళకువలు నేర్చుకున్నారు. జైపూర్ లోని బనస్థలి విద్యాపీట్ లో "ఫ్రెస్కో" పెయింటింగ్ పద్ధతిని అభ్యసించారు. ప్రకృతి, చారిత్రక గాథలను.. కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలాన్ని ఆయన సజీవ చిత్రాలుగా మలిచారు. ఆయన చిత్రాలలో శకుంతల, దమయంతి, రామాయణం వంటి పురాణాల వివిధ సన్నివేశాలు పలువురి ప్రశంసలు అందు కున్నాయి. లేపాక్షి తదితర చారిత్రక చిత్రకళా కేంద్రాలను దర్శించి, తన భావానుగుణంగా రూపు నిచ్చారు. వరూధినీ– ప్రవరాఖ్యుడు, రాణి రుద్రమ, గణపతి దేవుడు, శకుంతల చిత్రాలను చిత్రించారు. పోతన భాగవతాన్ని 16 సార్లకు పైగా చదివి, కొండపల్లి అద్భుత సృష్టి చేశారు. చిత్రించారు. అజంతా, ఎల్లోరా, రామప్ప, రాచకొండ దేనినీ ఆయన వదల లేదు. దశాబ్దాల నాటి రంగుల్లో ఆంధ్రపత్రికలో ముఖచిత్రంగా వచ్చిన పోతన చిత్రాన్ని వందలాది తెలుగువారు ఫ్రేములు కట్టించు కున్నారంటే ఆయన ప్రతిభ స్పష్టం అవుతున్నది. ఆక్వా టెక్స్‌చర్ పెయింటింగ్‌లకు ఆయన మార్గదర్శకుడిగా చెబుతారు. ఆయన చిత్రాలను దేశ పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ , సాలార్ జంగ్ మ్యూజియం లలో ప్రదర్శించారు. కైరో, ఇటలీ, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, కోలాలాంపూర్, లండన్, అమెరికా, మాస్కో తదితర దేశాల్లో జరిగిన ఎగ్జిబిషన్లలో శేషగిరిరావు చిత్రాలు ప్రదర్శిత మయ్యాయి. వాషింగ్టన్ డీసీలోని భారత రాయబార కార్యాలయం, పిట్స్‌బర్గ్ వేంకటేశ్వర స్వామి ఆలయాలకు ఆయన చిత్రాలు మరింత శోభను తీసుకు వచ్చాయి. 1975లో ప్రపంచ తెలుగు మహాసభలకు ఆయన రూపొందించిన తెలుగుతల్లి పెయింటింగ్ ప్రశంసలు పొందింది. తెలుగు మహాసభల సందర్భంగా కొండపల్లి శేషగిరిరావు తెలుగు తల్లిని సాక్షాత్కరింప జేశారు. ఆ చిత్రం ఆధారంగానే తెలుగు తల్లి విగ్రహాలనూ రూపొందించారు. విశ్వామిత్రుడు వంటి ఐతిహాసిక వ్యక్తుల నుంచి, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్నాటి బ్రహ్మనాయుడు వంటి చారిత్రక వ్యక్తుల నుంచి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వరకూ తన చిత్రంలో నీరాజనం పలికారు కొండపల్లి. అన్నమయ్య, త్యాగయ్య వంటి వాగ్గేయకారులు, జానపద కళాకారులు ఆయన కళా రూపాల్లో ఒదిగి పోయారు. మహాత్మా.గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పాటు ఎంతో మంది ప్రముఖులు ఆయన చిత్రాలను మెచ్చు కున్నారు. 1994 లో శేషగిరిరావును అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రత్యేకంగా సత్కరించారు. మ్యాక్స్ ముల్లర్ భవన్ డైరెక్టర్ పీటర్ స్విడ్జల అభినందనలు అందుకున్నారు. 1950 నుంచి 90 వరకు ఆయన 37 వ్యాసాలు రాశారు. అవి 'చిత్ర, శిల్పకళా రామణీయకము' పేరుతో 2009లో పుస్తకంగా వెలువడ్డాయి. హైదరాబాదు, మైసూరు, మద్రాసు, ఆలిండియా ఆర్ట్ ఎగ్జిబిషన్స్, కోల్‌కతా అకాడమీ ఆఫ్ ఫైనార్ట్, ఏపీ లలిత కళా అకాడమీ అవార్డులను అందుకున్నారు.

# కళ్యాణమండపానికి భూమి పూజ



నారాయణపేట జూలై 25 (వుదయం ప్రతినిధి) భక్తుల సౌకర్యార్థం దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజకుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతనపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన కల్యాణ మండప నిర్మాణానికి దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వీరభద్రేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపం లేక ఎంతో మంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని గతంలో దేవాలయ నిర్వాహకులు తమను కోరారని, వారి విజ్ఞప్తి మేరకు కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని నిర్మించి భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. పెళ్లిల సీజన్ లో ఇక్కడ భక్తులు వివాహాలు జరుపుకుంటారని, అలాంటి వారికి ఈ కల్యాణ మండపం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను దేవాలయ నిర్వాహకులు, పురోహితులు శాలువలతో సత్కరించి స్వామి వారి ఫోటోను బహూకరించారు. అంతకుముందు దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోట్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, రాఘవేందర్ గౌడ్, చల్లా వెంకటేష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, నర్సింహ, శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్, విజయ్, రాజు, భక్తులు ధానప్ప, రాములు, వీరేష్, లాలప్ప, వెంకటయ్య, భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అన్నదానం





మధిర, జూలై 25 (వుదయం ప్రతినిధి) మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు శ్రావణ మాసం మొదటి శుక్రవారం మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, లక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు, దేవాలయం అధ్యక్షులు కపిల వాయి జగన్మోహన్రావు,ముఖ్య అతిథి కోనా జనార్దన్ రావు, అన్నదాన కమిటీ బాధ్యులు పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు, పబ్బతి రమేష్, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు,కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి రంగారావు, పుల్లఖండం చంద్రశేఖర్,చెడే రామకోటేశ్వరరావు,కాజా చక్రం, నేరెళ్ల శ్రీనివాసరావు,చల్లాసత్యనారాయణ,నంబూరు శ్రీరామ్ మూర్తి, వేములపల్లి మల్లికార్జునరావు, చలువాది చిన్న కృష్ణమూర్తి, పల్లపోతుల గోపాలకృష్ణమూర్తి, లీలావతి, చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ), కొల్లా శ్రీనివాసరావు, వనమా పెద్ద అనంత రామయ్య, దొడ్డ శ్రీనివాసరావు, దాచేపల్లి ముత్యాలు, మహంకాళి శ్రీనివాసరావు గోల్డ్, బోనాల నాగేశ్వరరావు, నంబూరు మురళీకృష్ణ, కాజా శ్రీనివాసరావు, బవిరి శెట్టి సాంబశివరావు, పసుమర్తి నాగేశ్వరరావు, సముద్రాల పాపారావు, వజినేపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం ప్రారంభకులు కోన జనార్ధన రావుని,అన్నదానం దాతలు చారుగుండ్ల నరసింహమూర్తి, లక్ష్మి దంపతులను సత్కరించడం జరిగింది.

# నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

**-ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు**



గద్వాల జూలై 25 (వుదయం ప్రతినిధి) జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం గద్వాల పట్టణ కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి, కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ముమ్మర తనిఖీలు చేసారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 15 వాహనాలను సీజ్ చేయడం జరిగింది అని ట్రాఫిక్ ఎస్సై తెలియజేసారు. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున గద్వాల పట్టణ పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబంధనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున పట్టణ పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్, సుధాకర్, శివకుమార్, యూగేందర్, కృష్ణ పాల్గొన్నారు.

# రాయపర్తి కాంప్లెక్స్ ను సందర్శించిన డీఈవో వాసంతి



నడికూడ, జులై 25 (వుదయ ప్రతినిధి): ఉపాధ్యాయల బోధన నైపుణ్యాలను మెరుగు పరచడానికి నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి సమావేశాన్నీ డిఇఓ వాసంతి సందర్శించారు. మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల రాయపర్తి పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారముగా మొదటి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశమును కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని హన్మకొండ డిఈఓ వాసంతి సందర్శించి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రంథాలయాల యొక్క ఆవశ్యకతల గురించి, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం గురించి, లెర్నింగ్ అవుట్ కమ్స్ గురించి, బోధనాభ్యాసన సామ్యార్థాల గురించి, పాఠశాలలో నిర్వహించవలసిన రికార్డ్స్ గురించి, ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం సందర్శించి తాను స్వయంగా మధ్యాహ్న భోజన నిర్వాహకురాలతో మాట్లాడి కూర రుచి చూసి సంతృప్తి వ్యక్తపరచడం జరిగింది తర్వాత పిల్లలతో మధ్యాహ్న భోజనం గురించి మాట్లాడడం జరిగింది పిల్లలు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ల్యాబ్ మరియు గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కన్నోతు హనుమంతరావు, ఏ ఎం ఓ బండారి మన్మోహన్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాల్ స్వామి మరియు కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.

మధిర జూలై 25 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణం,మండలంలో పలువురికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయి చేతుల మీదుగా అందజేశారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 47 మంది లబ్దిదారులకు 17 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని,రాష్ట్రంలో వైద్యం,విద్యకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో మల్లు భట్టి విక్రమార్క ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సూచించారు. అల్లినగరం, అంబారు పేట, చిలుకూరు, దెందుకూరు, దేశినేనిపాలెం, దిడుగుపాడు, ఖాజీపురం, కంభంపాడు, మధిర, మడుపల్లి, మహాదేవపురం, మల్లవరం, మాటూరు, నిదానపురం, రొంపిమల్ల, సిద్ధినేనిగూడెం, సిరిపురం, వంగవీడు, రాయపట్నం





గ్రామాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, మువ్వ వెంకయ్య బాబు, నిడమనూరి వంశీకృష్ణ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, మాగం ప్రసాద్, మైలవరపు చక్రి, సాలిక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు, ఎక్కిటాల కృష్ణారావు, బొల్లె పోగు సత్యానందం,ఆళ్ల కృష్ణ, గౌసుద్దీన్, దూదేకుల జానీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బోరు నీటి పనులను ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేట టౌన్ జూలై 25(వుదయం ప్రతినిధి) పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టినట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న బోరు నీటి పనులకు శ్రావణమాసం మొదటి రోజు అయిన శుక్రవారం రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, కాలనీ పెద్దలతో కలిసి పనులను పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, బోరు నీటి ఏర్పాటు కోసం అడిగిన వెంటనే భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి బోరు నీటి పనులకు శంకుస్థాపన చేసి శుక్రవారం పనులను ప్రారంభించారని పేర్కొన్నారు. తమ ప్రాంతంలో బోరు నీటి ఏర్పాటుతో కాలనీలో నీటి సమస్య తీరుతుందని తెలిపారు. అందుకు సహకరించిన రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బోరు ఏర్పాటుతో తీరనున్న నీటి సమస్య.రాజ్ కుమార్ రెడ్డి పళ్ల బుజుర్గ్ ప్రాంతంలో బోరు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో నీటి సమస్య తీరుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో బోరును ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని



కాలనీవాసులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు శ్రీకాంత్, గడ్డం సిద్దు, కనికి శ్యామ్, ఎల్లప్ప, క్యాతనపల్లి శివ, పరిగి శ్రీనివాస్ రెడ్డి, పుర్ర బాలప్ప, లింగప్ప, ఫరిద్, జమీర్, చాంద్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, చల్లా వెంకటేష్, శ్రీనివాస్, ఎం.సంతోష్, నర్సింహనాయుడు, అశోక్, నందుకుమార్, నర్సింహ, చామకూర నగేష్, రాజప్పగౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభ్యుదయానికి పెద్దపీట.

**-ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్ జూలై 25(వుదయం ప్రతినిధి) రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మహిళాభ్యుదయానికి పెద్దపీట వేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి గారు అన్నారు శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి విజయవంత సదస్సుకు డిఎం యాదయ్య అధ్యక్షత వహించగా పలువురు మహిళలు విద్యార్థులు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారో వివరించారు. పలు పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పెయింటింగ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు బాధ్యతలు చేపట్టిన వెంటనే మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. 200 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు 6680 కోట్లు చెల్లించడం జరిగిందని వివరించారు. వంటింటికే పరిమితమైన మహిళలు ఈ పథకం ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లి చిరు వ్యాపారం చేసుకుంటున్నారని తమ దృష్టికి



వచ్చిందని తెలిపారు మహిళలను కోటీశ్వరులు చేసేందుకు పెట్రోల్ పంపులు నిర్వాణతో పాటు బస్సులను కొనుగోలు చేసేందుకు రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఈ పథకం ద్వారా ఆర్టీసీ బలోపేతం కావడంతో పాటు మహిళలు కూడా ఆర్థికంగా ప్రయోజకులుగా మారుతున్నారని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బందితోపాటు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన బిజెపి నాయకులు

మధిర జూలై 25 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ మధిర పట్టణ శాఖ అధ్యక్షులు శివరాజ్ సుమంత్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మధిర మున్సిపాలిటీలో మధిరలో జరుగుతున్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ పనులు నాసిరకంగా,నత్తనడకగా జరుగుతున్నాయి. వర్షాకాలంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను లేటు చేయటం వలన ప్రజలు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనివలన చిన్నపాటి వర్షానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్క్ పూర్తయిన ప్రాంతాలలో సరిగా మట్టి పూర్తిగా నింపకపోవడం వలన, చిన్నపాటి వర్షం కారణం వల్ల గుంటల్లో మట్టి కూరుకొని పోయి, అందులో వాహనాలు అన్ని ఇరుక్కునిపోయి, ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను అధికారులు స్పందించి తక్షణమే పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని మధిర బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో దశలవారీగా ప్రజల తరపున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా మన్ కి బాత్ స్వర్ణాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ.

-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్




జగిత్యాల జూలై 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మండలంలోని కల్లెడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణ పారిశుధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు తరవాత విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు అనంతరం పాఠశాల కిచెన్‌ను పరిశీలించి వంటగదిలో శుభ్రత ఆహార నాణ్యతపై దృష్టి సారించారు విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో డీఈవో రాము ఎంఈఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



నారాయణపేట జూలై 25 (వుదయం ప్రతినిధి) మరికల్ మండలం ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ కి చెందిన మాజీ సర్పంచ్ సుజాత రవికుమార్ తన అనుచరులతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని సీవీఆర్ భవన్ లో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు అధ్యక్షుడు సత్యనారాయణ, సుదర్శన్ రెడ్డి, దూల శ్రీను, జనార్ధన్, బంగారు శ్రీను, గుడిసె వెంకటేష్, తెలుగు శివ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.

-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసుల వితరణ.

కోరుట్ల జూలై 25 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ కోరుట్ల గౌరవ సభ్యులు డాక్టర్ రేగొండ రాజేష్ పుట్టినరోజు సందర్భంగా సేవా దృక్పథంతో స్థానిక పట్టణంలోని అయ్యప్పగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులను వితరణ చేశారు ఈ సందర్భంగా పాఠశాలల్లో చదువుతున్న 100 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం స్టీల్ ప్లేట్స్ గ్లాసులు లయన్స్ క్లబ్ పక్షాన అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థుల ముఖాల్లో ఆనందాన్ని చూడడం క్లబ్ సభ్యులందరికీ ఒక సంతృప్తికరమైన అనుభూతిగా మారిందని డాక్టర్ రేగొండ రాజేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారి సామాజిక స్పృహను అభినందిస్తూ లయన్స్ క్లబ్ సభ్యులు ఈ తరహాలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి కోశాధికారి నల్ల గంగాధర్ మైక్రో క్యాబినెట్ ఆడెపు మధు డిస్టిక్ కో ఆర్డినేటర్ అల్లాడి ప్రవీణ్ పి జెడ్ సి మంచాల




జగన్ డాక్టర్ రేగొండ రాజేష్ వనపర్తి చంద్రమోహన్ పడాల నారాయణ గౌడ్ కళ్యాణ్ గంగారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు నష్టపరిహారం చెక్కుల అందజేత



నారాయణపేట టౌన్ జూలై 25(వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని రైతులకు సాగు నీరందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జీ కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన 36 మంది రైతులకు నష్ట పరిహారం చెక్కులను స్థానిక ఆర్డీఓ రామచంద్రనాయక్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఇంత తక్కువ సమయంలో నష్టపరిహారం అందించలేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు ఇస్తున్న పరిహారాన్ని ఇంకా కొంత పెంచి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్న విస్తానని, సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం పెంచేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని పథకం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని ముఖ్యంగా భూములు కోల్పోయే రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. ఆర్డీఓ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు, ఇతర ఆస్తులు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూములు అందించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా శుక్రవారం భూములు కోల్పోయిన దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామానికి చెందిన 21 మంది రైతులకు 59.99 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను, అలాగే నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన 15 మంది రైతులకు రూ.52.15 లక్షల చెక్కులను శివకుమార్ రెడ్డి, ఆర్డీఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ కార్యాలయ ఏ.వో. అనిల్ కుమార్, తహాసిల్దార్లు తిరుపతయ్య, వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్, డీటీ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్ర సత్యం జయంతి వేడుకలు



మరికల్ జూలై 25 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలోని మరియు ధన్వాడ మండలంలో శుక్రవారం ఘనంగా ఎర్ర సత్యం జయంతి వేడుకలు జరుపుకున్నారు ముదిరాజు సంఘం మరియు అఖిలపక్ష నాయకులు అందరూ కలిసి ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తెలంగాణ ముద్దుబిడ్డ అడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీడిత ప్రజల ఆరాధ్య దైవం యువతలకు మార్గదర్శి బహుజనుల ముద్దుబిడ్డ జడ్చర్ల మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఎర్ర సత్యం అన్నకు ఘనంగా నివాళులు అర్పించారు ఆయన లేని లోటు మహబూబ్నగర్ నారాయణపేట జిల్లా వాసులకు లోటు తీరని నాయకులు కొనియాడారు ఈ వేడుకలు ముదిరజ్ సంఘం అఖిలపక్ష నాయకులు ఆయన అభిమానులు పెద్ద ఎత్తున జయంతి వేడుకలు పాల్గొన్నారు

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.

-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూలై 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 23 24 25 వార్డులలో 30 లక్షల రూపాయల నిధులతో చేపట్ట బోయే సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత లో జగిత్యాల పట్టణం దేశానికి ఆదర్శంగా ఉండేలా చూడాలని జగిత్యాల పట్టణం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని 14 జోన్లలో 126 సర్వే నంబర్ లను జోన్ల మార్పు చేయటం జరిగిందన్నారు అంతకుముందు ఆయా ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టారు జగిత్యాల శివారు ప్రాంతాలను పట్టణములో కలపడం వల్ల జగిత్యాల విస్తరించి వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల కు అత్యధిక నిధులు మంజూరు అయ్యాయని జగిత్యాల ను ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రజల బాధ్యత కూడా ఉందన్నారు పచ్చదనం



పరిశుభ్రత విషయంలో ప్రజల భాగస్వామ్యం అవ్వాలని ధరూర్ క్యాంప్ లో వాటర్ ట్యాంక్ ను ఉపయోగంలోకి తీసుకువచ్చాము 220 పడకలతో నూతన ఆసుపత్రి మంజూరు అయినది త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ పవన్ రాజ్ కుమార్ గుర్రం రాము సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 27 నుండి 4వ విడత యోగా శిక్షణ తరగతులు

నాగర్ కర్నూల్ జూలై 25(వుదయం ప్రతినిధి) ఈనెల 27 నుండి ప్రముఖ యోగా శిక్షకులు శివానంద స్వామి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నాలుగో విడత శిక్షణ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ బాదం సునీత నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు విడతలుగా ఇటీవల సుమారు 1500 మందికి పైగా శిక్షణ తీసుకోవడం జరిగిందని తెలిపారు. యోగాను అభ్యసించడం ద్వారా అధిక బరువు తగ్గడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ శిక్షణా తరగతులను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని రామ్ నగర్ కాలనీలోనే టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు అనారోగ్యంతో బాధపడేవారు యోగా శిక్షణ తరగతులను సధ్వినియోగం చేసుకోవాలని పది రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఉదయం 5:30 నుండి 7:00 వరకు సాయంత్రం 6 గంటల నుండి ఏడు గంటల 30 నిమిషాల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు

# ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలి.

-ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



నాగర్ కర్నూల్ జూలై 25(వుదయం ప్రతినిధి) ఇటీవల కురుస్తున్న వర్షాలకు మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా కేంద్రంలోని 10 మరియు 24 వార్డులలో వర్షపునీరు ఇంటలోకి చేరుకొని తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి దృష్టికి మాజీ కౌన్సిలర్లు బాదం సునీత నరేందర్ తోపాటు 24వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్ తీసుకురావడంతో శుక్రవారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తో పాటు సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పరిస్థితి ఇలా నెలకొని ఉంటే ఎలా అని వెంటనే మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగునీరు కాలనీలలోకి ప్రవేశించకుండా ఎప్పటికప్పుడు అండర్ డ్రైనేజీ సిస్టం అధికారులు వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని మునిసిపల్ అధికారులకు సూచించారు కాలనీలలో ప్రజలు ఇటీవల కురిసిన వర్షాలకు తాము ఎదుర్కొన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు వెంటనే కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం జరుగుతుందని వాటిని యుద్ధ ప్రాతిపదికన ఖర్చు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు కార్యక్రమంలో పలు వార్డుల మాజీ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి.

-కొత్తగూడెం ఆర్డీఓ మధు



చంద్రుగొండ, జులై25: (వుదయం ప్రతినిధి) ప్రస్తుతం వానలు నిరంతరం కురుస్తున్నందును వరదల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం ఆర్డీఓ మధు. సూచించారు. శుక్రవారం చంద్రుగొండ మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశాడు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంచనంగా మొక్కలు నాటి ప్రారంభించాడు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పురోగతిపై మండల అధికారులతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మధు మాట్లాడుతూ. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూభారతి దరఖాస్తులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిష్కరించటం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి యొక్కరికి రేషన్కార్డులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, డిప్యూటీ తహసీల్దార్ ఎల్ ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు..

# ఏరియా వర్క్ షాప్ లో భద్రత కమిటీ సమావేశం


భద్రాద్రి కొత్తగూడెం జులై 25 (వుదయం ప్రతినిధి)కొత్తగూడెం ఏరియా సింగరేణి ఏరియా వర్క్ షాప్ లో డీజీఎం టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో భద్రత కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు భద్రాచ కమిటీ సభ్యులు వర్క్ షాప్ లో అన్ని విభాగాలు తిరిగి భద్రతకి సంబంధించిన పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు కొత్తగా ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో ఉద్యోగులకు అవసరమైన భద్రత సదుపాయాలు ముఖ్యంగా భద్రత బూట్లు చెమటకి త్వరగా పాడవుతున్నాయని వాటి స్థానంలో లేదా బూట్లు అందించాలని ఉద్యోగులు కోరారు ముఖ్యంగా మాన్వే ముందు షెడ్డు వర్షం వచ్చినప్పుడు మాస్టారుల కోసం వెళ్లడానికి ఇబ్బంది అవుతుందని అలాగే స్టేజ్ సగంలో ఆగిపోయిందని దాన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అంతేకాకుండా పర్మినెంట్ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని మరియు వర్షం వచ్చిందంటే వర్క్ షాప్ లో అన్ని విభాగాల వెనుక నీరు నిల్వ ఉంటుందని దానికి డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని భద్రత కమిటీ



సభ్యులు డీజీఎం కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్లు బి.శంకర్ ,టి.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి.సత్తార్ పాషా ,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వై.రవి ,ఫోర్ మెన్ ఇన్చార్జ్ ఎలక్ట్రికల్, రోషన్, మెకానికల్ ఫోర్ మెన్ ,సేఫ్టీ కమిటీ సభ్యులు ఎస్ డి. యాకుబుద్దీన్ ,ఎస్ తిరుపతి ,కె.కరుణాకర్, బాబుదిన్, గుమ్మడి మురళి, ఏ.మహేష్, సీనియర్ అసిస్టెంట్ ఏ.విల్సన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడి పాల్గొన్నారు.

# ప్రతి వాణిజ్య సముదాయం ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి

-మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి



నాగర్ కర్నూల్ జూలై 25 (వుదయం ప్రతినిధి) పట్టణంలోని దుకాణ యజమానులు, కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ట్రేడ్ తప్పనిసరిగా తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘ కార్యాలయం సిబ్బంది పట్టణంలో లైసెన్స్ తీసుకోని వారిని గుర్తించి లైసెన్స్ తీసుకోవాలని తెలియజేస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రగతి హాస్పిటల్ లైసెన్స్ కు సంబంధించి రూ..1,93,125 లు చెల్లించి వారి ట్రేడ్ ను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ... పట్టణంలోని దుకాణ యజమానులు ఈ విధంగా ముందుకు వచ్చి ట్రేడ్ లైసెన్స్ తీసుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శివశంకర్, వార్డు ఆఫీసర్ సాయిరాం, సిబ్బంది సతీష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు



బెల్లంపల్లి, జులై25 (వుదయం ప్రతినిధి) ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తహశీల్దార్ జ్యోస్నా, వ్యవసాయ అధికారి సుస్మా, ఎస్ఐ సౌజన్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూరు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేసి స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి అని చెప్పారు. ఒక దానికి ఒకటి లింక్ చేసి ఎరువులు విక్రయించారాదని అలాగే రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈ-పాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలియజేశారు. ప్రతి దుకాణం ముందు ఎరువుల స్టాక్ వివరాలు బోర్డ్ ఉంచాలని ఆదేశించారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

జన్నారం, జూలై 25(వుదయం విలేకరి) రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జన్నారం లోని జ్యోతి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, గౌడన్నలకు గౌడ కిట్లు పంపిణీ చేశారు. ప్రజల మేలు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతే ఊరుకోనంటూ జీవో నెంబర్ 49 రద్దు చేయకుంటే అధికార పార్టీ నుండి రాజీనామా చేసే మొదటి వ్యక్తి నేనేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ



చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,వైస్ చైర్మన్ ఫస్సిల్లాహ్, ఫాక్స్ చైర్మన్ అల్లం రవి,కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీ, ప్రధానకార్యదర్శి మేకల మాణిక్యం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి,ఎంపీడీఓ షరీఫ్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జులై 25(వుదయం ప్రతినిధి) ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం చిట్యాల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్‌పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్‌లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను ఆయన పరిశీలించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు వైద్యసేవలపై నమ్మకం కలిగించాలని వివరించారు. ఆసుపత్రి చాలా బావుందని, రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి. సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాదికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పరి శుభ్రత, సదుపాయాలు, వైద్య సేవలు మెరుగుగా ఉన్నాయని, ఎందుకు వైద్య సేవలకు ప్రజలు రావడం లేదని అన్నారు. అయితే ఇంకా మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రసూతి, చిన్న పిల్లల వైద్యులు నియామకం కొరకు చర్యలు తీసుకుంటామని, మీ మిత్రులు కానీ మీకు తెలిసిన వైద్యులు ఉంటే నియామకానికి చర్యలు తీసుకుంటామని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, డా శ్రీకాంత్, తహసీల్దార్ ఇమామ్ బాషా తదితరులు. పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంబాక్స్,గ్రాఫ్ బుక్స్,పెన్స్ అందజేసిన పుల్లఖండం చంద్రశేఖర్

మధిర జూలై 25, (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలో గల నాలుగు ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రముఖ వ్యాపారవేత్త పుల్లఖండం చంద్రశేఖర్ శుక్రవారం రోజున 21 వేల రూపాయల విలువగల కం బాక్సు,గ్రాఫ్ బుక్స్, ఫైవ్ స్టార్ చాక్లెట్లు, పెన్స్ తన రెండవ కుమారుడైన అమెరికా నివాసి పుల్లఖండం శ్రీరామ్, కోడలు శ్రావణి , మనవళ్ల శ్రీయాన్ , శ్రేయస్ తరుపున అందజేసినారు. ఈ సందర్భంగా పుల్లఖండం చంద్రశేఖర్ మాట్లాడుతూ, తాము అందించిన వస్తువులను సద్వినియోగం చేసుకొని గణితం మరియు అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు తెచ్చుకుని పై చదువులకు అర్హత సాధించాలని విద్యార్థులకు హితబోధ చేసినారు. నాలుగు పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎండిఓ మాధవరపు నాగేశ్వరరావు, కొల్లా శ్రీనివాసరావు, చలువాది చిన్న కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పారుపల్లి వెంకటేశ్వరరావు మరియు ఉపాధ్యాయుని



ఉపాధ్యాయులు పాల్గొని దాతలకు అభినందనలు తెలుపుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ చేసినారు

# దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తారు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






జయశంకర్ భూపాలపల్లి జులై 25(వుదయం ప్రతినిధి) దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయని,అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్ 2025 ను సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వ నిధులు, పథకాల ద్వారా వారి ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని అన్నారు. మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. దివ్యాన్ గులల్లోని సృజనాత్మకత ను వెలికి తీయడానికి ఇదొక మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దివ్యాంగుల పథకాలు ప్రతి మారుమూల గ్రామ స్థాయికి చేర్చాలని, దివ్యాంగులను గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా అవకాశాలు కపిస్తే వైకల్యం తమ ప్రతిభకు అడ్డు కాదని నిరూపిస్తారని తెలిపారు.

అధికారులు దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా దృష్టి పెట్టాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం సంక్షేమ శాఖ బాధ్యతని, సంక్షేమం, సౌకర్యాలు కల్పనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. దివ్యాంగులకు పాఠశాలల్లో విద్యాభ్యాసం, వృత్తి నైపుణ్యం, భవిత కేంద్రాలు నిర్వహణ, వారికి అవసరమైన పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. నేను మీకు అభయం ఇస్తున్నాను దివ్యాంగులకు వర్తించే అన్ని పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సమన్వయంతో అభివృద్ధి లో దివ్యాంగులను భాగస్వాములను చేస్తూ చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బుద్ధిమాంద్యంతో బాధపడే దివ్యాంగుల సాధికారత కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసేబులిటీఎస్ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18 ఎన్‌జీవోల స్టాళ్లు ఏర్పాటు చేయగా, వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఉద్యోగ మేళా కోసం స్టాల్ ఏర్పాటు చేసింది. అలీం కో, ఐజినిష్,సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు పరిశీలించి దివ్యాంగులతో ప్రత్యేకంగా ముఖాముఖీ మాట్లాడారు. అన్ని స్టాళ్లను సందర్శించి, దివ్యాంగులు వేసిన పెయింటింగ్ కొనుగోలు చేసి నగదు చెల్లించి అభినందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో 600 కంటే ఎక్కువ దివ్యాంగులు, 300, ఐ ఈ ఆర్ పి ఎస్స్ ,ఎన్‌జీవోలు తదితరులు పాల్గొన్నారు. డైరెక్టర్ డా. బి.వి. రామ్ కుమార్ దివ్యాంగులకు సౌకర్యాల కల్పన, అవసరమైన సేవల సమన్వయం కోసం ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఈఓ రాజేందర్, వాసవి క్లబ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు భక్తి మరియు ప్రశాంతతకు మూల రూపాలు

ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





శేర్లింగంపల్లి ,జూలై 25(వుదయం ప్రతినిధి): మనిషి మనుగడకు, మనసు ప్రశాంతతకు దేవాలయాల దర్శనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించి అక్కడ చాతుర్మాస్య దీక్షలో ఉన్న విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి మరియు ఉత్తర పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వార్లను ఆయన దర్శించుకుని వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందని, స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన సమయాలలో దేవాలయాలను దర్శించి ప్రశాంతతను కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ మాట్లాడుతూ చందానగర్ లో వేంచేసియున్న స్వామివార్లను దర్శించుకోవడం, ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు గారు పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మరియు ప్రముఖ బిల్డర్ మిరియాల రాఘవరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చందానగర్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వివిధ కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయని, ఇక్కడికి భక్తులు పెద్ద సంఖ్యలో రావటమే కాకుండా వివిధ పూజా కార్యక్రమంలో పాల్గొంటూ ఉంటారని ఆయన తెలిపారు. పెద్ద చిన్న తేడా లేకుండా అందరూ సమిష్టిగా ఆలయ అభివృద్ధికి పాటుపడుతూ ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథరెడ్డి, సుభాష్, సుప్రజా ప్రవీణ్, ఉరిటి వెంకట్రావు, మరియు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణమాసం మొదటి శుక్రవారం పూజలు.

## వైభవోపేతంగా పల్లకి సేవ.



కోదాడ టౌన్ జూలై 25(వుదయం) శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గల జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో గోవిందమాంబ, సరస్వతీ, శివ పార్వతి అమ్మవార్లకు చీర, సారె ఒడి బియ్యం కార్యక్రమాలను మహిళా భక్తులు రామిశెట్టి కృష్ణవేణి, రావూరి భవానిల ఆధ్వర్యంలో కనుల పండువగ నిర్వహించారు. అమ్మవార్లను తీరొక్క పూలతో అందంగా అలంకరించి భక్తులు పల్లకి సేవను అత్యంత వైభవోపేతంగా జరిపారు. అమ్మవార్ల కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జూకురి అంజయ్య, హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, రామిశెట్టి కృష్ణవేణి, రావూరి భవాని,విజయ, మాధవి, శిరీష, ఉదయలక్ష్మి, సుభాషిని, శారద,శ్రీదేవి,రంగమ్మ,పద్మా, లక్ష్మి, కృష్ణమూర్తి, బ్యాటరీ చారి, పుల్లారావు, బి ఎల్ ఎన్ రెడ్డి, మట్టయ్య, ఆలయ అర్చకులు వెంకటకృష్ణ, విశాల్, మిశ్రా, రమేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు ప్రయోగశాల

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





పీఎం మామూనూర్ జవహర్ నవోదయ విద్యాలయంలో సంకల్ప్ ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్ వరంగల్, జూలై 25(వుదయం జిల్లా ప్రతినిధి) : విద్యార్థులు విద్య విధానాలను అలవర్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం రోజున మామ్ నూర్ పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో పీఎం శ్రీ నిధి ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కృత్రిమ మేథో ఆధునిక సాంకేతిక నైపుణ్యాభివృద్ధి ( సంకల్ప్) ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యాలయానికి ముఖ్య అతిథిగా చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారదను ప్రిన్సిపల్ పూర్ణిమ, ఎన్సిసి స్కౌట్ గైడ్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు ప్రత్యేకమైన ప్రయోగశాలనుపీఎం శ్రీ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్ లో విద్యార్థులు రోబోటిక్స్ ఐ ఓ టి, బేసిక్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రెన్యువల్ ఎనర్జీ సిస్టం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని కోరారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా సంభాషించి ఇష్టపూర్వకంగా చదివి భావిభారత పౌరులు కావాలని కోరారు. విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ భయాన్ని సంకోచతత్వాన్ని వీడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ లో భాగంగా విద్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూర్ణిమ, సురేష్ రామలింగయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయిజలో నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలి

వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ చైర్మెన్ కోదండ రెడ్డిని కలిసిన ఏ ఐ సి సి.కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్



అలంపూర్ జూలై 25 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ కోదండరెడ్డిని ఏఐసిసి. కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అయిజ కి నూతన మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో రైతులు అత్యధికంగా ఉండటం వల్ల అలంపూర్ మార్కెట్ యార్డు సరిపోవడం లేదని కనుక అయిజ కి కొత్తగా వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి తొ కలిసి విన్నవించామని తెలిపారు. కొత్తగా వచ్చిన నిబంధనలకు అనుకూలంగా నివేదిక ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. త్వరలోనే అలంపూర్ నియోజకవర్గ అయిజ ప్రాంత రైతులకు నూతన మార్కెట్ కమిటీని అందుబాటులోకి తెస్తామని అన్నారు. అయిజ మండల, పక్కన ఉన్నటువంటి ఇతర మండలాల రైతులు ఇకపైన ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలుకు ఎమ్మిగనూరుకు, కర్ణాటకలోని రాయచూరుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి పంటను అయిజ మార్కెట్ లోనే అమ్ముకునే విధంగా చేస్తామని అన్నారు. ఈ సమావేశం లో సంపత్ కుమార్ వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, కమిషన్ సభ్యులు శ్రీరామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి ఉన్నారు.

# నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్ 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ జూలై 25(వుదయం ప్రతినిధి): నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.

చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, పాండు, కాశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిలో అక్రమ అనుమతులు రద్దు చేయండి...

: ప్రజానాయకుడు ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, జులై 25,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ గ్రామం సర్వే నెంబర్ 274 లో రెండు విల్లాలకి టి ఎస్ బి పాస్ ఇన్స్టంట్ అనుమతులు తీసుకుని నిర్మాణం మాత్రం ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21 వెనక వైపు సర్వే నెంబర్ 233/15 ప్రభుత్వ భూముల్లో 2 విల్లాల నిర్మాణం జరుగుతున్న మున్సిపల్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరించడం పై అధికారుల ప్రత్యక్ష, పరోక్ష సహకారం కనిపిస్తుందని తక్షణమే విల్లాల నిర్మాణ పనులను నిలిపివేసి ప్రభుత్వ భూమి కాపాడాలని, నిర్మాణదారుడి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అడిషనల్ కమిషనర్, ఎమ్మార్వో కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసారు. అదేవిధంగా బాచుపల్లి సర్వేనెంబర్ 495లో సామాజిక భవనం 15 గుంటలలో బిల్డింగ్ కాంపౌండ్ వాల్ తో 1984 లో ప్రభుత్వం ప్రారంభించిన దాన్ని ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమించుకొని వాడకంపై తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజా అవసరాలకి ప్రభుత్వ భూమి బిల్డింగును వినియోగించాలని, వారిపైన చర్యలు తీసుకోవాలని
ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్, ఓ, టు జిఎం కు మెమోరాండం అందజేసిన మాయాబజార్ నివాసితులు..



భద్రాద్రి కొత్తగూడెం జులై 25 (వుదయం ప్రతినిధి)చుంచుపల్లి మండల పరిధిలోని ధన్బాద్ గ్రామపంచాయతీ వీకే 7 ప్రభావిత ప్రాంతం 5 ఇంక్లైన్ మాయాబజార్ నివాసితులకి 2020- 21 సంవత్సరంలో సింగరేణి అధికారులు వీకే 7 పబ్లిక్ హియరింగ్ నిర్వహించారు దాంట్లో భాగంగానే 5 ఇంక్లైన్ మాయాబజార్ నివాసితులకి వీకే 7 ఓసి లో ఉ ద్యోగ అవకాశాలు ఇస్తామని ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ 5 ఇంక్లైన్ మాయాబజార్ నివాసితులు ఎస్. ఓ .టు ,జిఎం కోటిరెడ్డి కి మరియు ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ కి మెమోరాండం అందజేశారు.

## ముచర్లపల్లి, నర్సంపల్లి గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం ఎంపీడీఓ కృష్ణయ్య



ఊర్కొండ జూలై 25(వుదయం ప్రతినిధి): ఈరోజు ఊర్కొండ, ముచర్లపల్లి, నర్సంపల్లి గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం, త్వరగా బేస్మెంట్ లెవెల్ అయిన వాటిని ఫోటో కాప్చర్ చేయుటకు, ఇంకా బేస్మెంట్ లెవెల్ కాని వాటిని తొందరగా కంప్లీట్ చేయుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడం జరిగింది. PMAY-G AWAASPLUS 2024 యాప్ యందు లబ్ధిదారుల వివరాలు నమోదు ప్రక్రియ పూర్తి చేయుటకు, SBM కు సంబంధించి సిటిజెన్ ఫీడ్ బ్యాక్ మండల పరిధిలో గల అందరు ఫీల్డ్ అసిస్టెంట్స్, ఐ కె పి, విఓఏ ల ద్వారా గ్రామ లక్ష్యం ప్రకారం అప్లోడ్ చేయుటకు అందరు పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్స్ కు, బుక్ కీపర్లకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహా, ఏపీఓ, శ్రీ తరుణ్, ఏ. ఈ, హౌజింగ్, శ్రీ మోతిలాల్, శ్రీమతి నస్రీన్ బేగం, శ్రీ బాలస్వామి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐలా పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఐల ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ జూలై 25(వుదయం ప్రతినిధి): పటాన్చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులతో కలిసి పటాన్చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో ఈదురు గాలుల మూలంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం మూలంగా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని.. నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు పారిశ్రామిక వాడలో నూతన రహదారుల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో డిఈ భాస్కర్ రావు ను ఆదేశించారు. అతి త్వరలో %ఎవీబొ% అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పారిశ్రామిక వేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు, ఐలా ప్రతినిధులు రంజిత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్ స్టేడియాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, జూలై 25(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం రోజున కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియాన్ని ఆమె కలియతిరిగారు. జేఎన్ఎస్ స్టేడియంలోని వసతి సౌకర్యాలను కలెక్టర్ డివైఎస్ఓ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటగా అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. అనంతరం బాలబాలికల హాస్టల్ గదులను తనిఖీ చేశారు. అలాగే స్టేడియంలోని మేస్ హాస్టల్ ను, గ్యాలరీలను పరిశీలించారు. జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడా వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే హనుమకొండ జేఎన్ఎస్ లో త్వరలో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యాలు ఏర్పాటుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వాహన రాకపోకలకు చేపట్టిన బంద్ విజయవంతం... -సంపూర్ణ బంద్ పాటించిన వ్యాపారులు-





జన్నారం, జూలై 25(వుదయం విలేకరి) జన్నారం మండలం మీదుగా భారీ వాహనాల రాకపోకల ను అనుమతించాలని కోరుతూ జన్నారం పట్టణంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని, భారీ వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజికవేత్త భూమా చారి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష ఆదివారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. సంపూర్ణ బందుకు పలు పార్టీలు, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. వర్తక సంఘం,వస్త్ర, మెడికల్, ఆటో యూనియన్, ఎలక్ట్రికల్, వ్యాపార సంఘాలు, పలు పార్టీ నాయకులు మద్దతు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం భారీ వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వాలని వారు కోరారు. ఈ దీక్ష శిబిరంకు బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఒక కోటి 80 లక్షలతో తారురోడ్డు నిర్మాణం

**ఎమ్మెల్యే నాని కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి, యర్రావారిపాలెం, జూలై 25 (వుదయం ప్రతినిధి): మండలంలోని బాకరపేట బోడేవాండ్లపల్లి రోడ్డు నుండి కూరపర్తివారిపల్లి వరకు కోటి 80 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎన్నికల సమయం లో గ్రామస్థుల కు ఎంఎల్ఏ పులి వర్తి నాని ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణం చేపట్టారు. పంచాయతీ ఏర్పడి 30 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు పంచాయతీకి రోడ్డు సదుపాయంలేదు ఇక్కడ గ్రామప్రజలు అత్యవసర పరిస్థితుల్లోసరైనరోడ్డు లేక తిప్పలు పడ్డారు. గతంలో టిడిపి అధికారం లో వున్నప్పుడు రోడ్డు మంజూరు అయిన ప్పటికీ తరువాత వైసీపీ అధికారం లోకిరావడం తో ఆరోడ్డు నిర్మాణం పని రద్దు అయింది. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు టిడిపి అధికారం లోకి రాగానే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని అధికారులతో మాట్లాడి రోడ్డు కు ప్రతిపాదనలు పంపడంజరిగింది. రోడ్డునిర్మాణానికి 1 కోటి 80 లక్షలు మంజూరు కాగా రజక కార్పొరేషన్ డైరక్టర్ అన్నాసముద్రం ఆధ్వర్యంలో రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. 30 సంవత్సరాలనుండి పంచాయతీ కి సరైన రోడ్డు సౌకర్యం లేని పంచాయతీ కి తారు రోడ్డు సౌకర్యం కల్పించడం తో పంచాయతీ లోని ప్రజలు, రజక కార్పొరేషన్ డైరక్టర్ అన్నా సముద్రం మధు, ఎమ్ పి టీ సి ఈశ్వరమ్మ ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు

-రేషన్ కార్డు.... నిరంతర ప్రక్రియ
-నియోజకవర్గంనికి 7.932 నూతన రేషన్ కార్డుల పంపిణీ
-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్







ధర్మపురి జులై 25(వుదయం విలేకరి):ప్రజాప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని,రేషన్ కార్డులు మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఎస్ హెచ్.గార్డెన్ లో నియోజకవర్గానికి మంజూరైన 7 వేల932 కొత్త తెల్ల రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇందిర మ్మ ఇండ్లు ,మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వ రులు చేయా లన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్ల డానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాల ని,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. 10 సంవత్సరాల నుండి ఎదురుచూ స్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవేరిందని , రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుందని,ఇది కాకుండా ప్రజాపాలనలోనూ ధరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. మీ వివరాలను పరిశీలించి అర్హత ఉంటే కార్డును వెంటనే మంజూరు చేస్తారు. అంతేకాకుండా కుటుంబ సభ్యుల పేర్లు జోడింపు ప్రక్రియ కూడా వేగంగా చేస్తున్నారు.
ప్రభుత్వం రేషన్ కార్డుల ప్రక్రియ పై దృష్టి సారించింది. ప్రజాపాలన, గ్రామసభలతో పాటు మీ సేవ కేంద్రాలలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుందని తెలిపారు. కొత్తగా తీసుకుని తెల్లరేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులుగా నిర్ణయిం చింది. ముఖ్యంగా 500 రూపాయ లకు వంట గ్యాస్ పథకాన్ని అమలు చేయడంతో పాటు గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేయనున్నది. రేషన్ కార్డులు పొందిన వెంటనే వీరు సంబంధిం చిన మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. దాంతో వెంటనే ఆ సంక్షేమ పథకాలు తెల్ల రేషన్ కార్డులు పొందిన కొత్త వారికి కూడా వర్తించను న్నాయి .ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓ మధు సూధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,తహశీ ల్దార్ సుమన్,ఎంపిడిఓ రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల.లావణ్య లక్ష్మణ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి సూసైడ్

బోథ్,జూలై 25(వుదయం ప్రతినిధి): బజరత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన యువకుడు తీగల నిఖిల్ (21) ఆదివారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలిసిన స్థానికులు అతన్ని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, జులై 25,(వుదయం ప్రతినిధి),దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ మెయిన్ రోడ్ లో నూతన సీసీ రోడ్డు వేయాలని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించి విన్నపించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నూతన సీసీ రోడ్డు వేయగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు శామీర్ పెట్, జి.మల్లేష్, జి.శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె.రాకేష్, అంజయ్య గౌడ్, ప్రభాకర్, నవీన్, వంశీ కృష్ణ, ఎండి తారే, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం కేసులో నిందితునికి 2 సం జైలు శిక్ష 500 రూపాయల జరిమాన

ధర్మపురి జులై 25(వుదయం విలేకరి): ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన షబ్బీర్ అహ్మద్ బేగ్ అనే వ్యక్తి తేదీ మే 14 న తన ఇంటి ముందు టీఎస్21జి0519 అనే నెంబర్ గల పల్సర్ బైక్ ను పార్క్ చేయగా తేదీ మే15 ఉదయం 6 గంటల సమయంలో చూడగా ఆ బైక్ కనిపించక పోవడంతో చుట్టుపక్కల అంతా వెతికినా ఎక్కడ ఆ యొక్క బైక్ ఆచూకీ లభించకపోవడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేశాడని అనుకుని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అప్పటి ఎస్.ఐ లు ఉదయ్ కుమార్, మహేష్ తన సిబ్బందితో కలిసి దొంగతనాలు చేసిన నిందితుడు గుర్రం కోటేశ్వర్ రావు,వయస్సు 29 సంవత్స రాలు,ఖమ్మం జిల్లాకి చెందిన వ్యక్తి గా గుర్తించి అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచడం జరిగింది. కోర్టు కానిస్టేబుల్ మహేష్ సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష 500 రూపా యల జరిమానా విధిస్తూ గౌరవ జడ్జి ఏగి.జానకి తీర్పుని చ్చారు.

## మాజీ ఎంపీపీ తమ స్థలాలను ఆక్రమించిందని గ్రామస్తుల ఆందోళన



కోదాడ,జులై25(వుదయం):కోదాడ మండల పరిధిలోని గుడిబండ లో శుక్రవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ ఎంపీపీ కవితా రెడ్డి తమ స్థలాలను ఆక్రమించిందని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కోర్టు స్టే ఆర్డర్ ను మాజీ ఎంపీపీ లెక్క చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఆగ్రహంతో ఆందోళన కారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత రెడ్డి ఇంటి గేటు తాళాలు పగలగొట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివాదం సర్దుమనిచేందుకు యత్నించారు. దాంతో పోలీసులతో కవితా రెడ్డి వాగ్వాదానికి దిగారు. దీంతో ఆందోళనకారులు అక్రమంగా ఆక్రమించిన స్థలాలను ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన ఉధృతం చేశారు. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎంపీపీ కవిత షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని భూ కబ్జాలకు పాల్పడిందని కవితపై విమర్శలు వచ్చాయి. తాజాగా మాజీ ఎంపీపీ కవిత వ్యవహారం గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది.

## పేదల మేలుకోసమే ప్రభుత్వ పథకాలు

ఆదిలాబాద్, జూలై 25(వుదయం ప్రతినిధి): జన్నారం జ్యోతి గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు, కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, గౌడ కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ, న్యాయంపై సామాన్యుల సందేహాలు.

## - మానవ హక్కుల నేర నిరోధక సంఘం అవగాహన సదస్సు.



తిరుపతి, జూలై 25,(వుదయం ప్రతినిధి). మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు తిరుపతిలో ఒక అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సదస్సుకు సంఘ జాతీయ చైర్మన్ బోడ రాకేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామాన్య పౌరుల మదిలో మెదులుతున్న పలు కీలక ప్రశ్నలకు, సందేహాలకు ఆయన తన సందేశం ద్వారా సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్వేచ్ఛగా జీవించే హక్కు లేదా? హక్కుల కోసం పోరాటం చేయాలా? వ్యవస్థలు ఉన్నా, పాలకులు ఉన్నా రాజ్యాంగపరమైన రక్షణ, న్యాయం పౌరులకు అందుతుందా. అనే ప్రశ్నలు నేటి సమాజంలో పౌరుల ఆలోచనలను, ఆవేదనను ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.ప్రస్తుతం సమాజంలో న్యాయం ఒక ఖరీదైన వస్తువుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరిగినా సకాలంలో న్యాయం అందని పరిస్థితి నెలకొందని, ఈ వ్యవస్థలో తక్షణమే మార్పులు రావాలని, ప్రజలకు సత్వర న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

అనాదిగా వస్తున్న వివక్షపై స్పందిస్తూ, నాటి రాతియుగం నుండి నేటి రాకెట్ యుగం వరకు అణగారిన వర్గాల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ఎంత పటిష్టంగా రాయబడినప్పటికీ, దాని అమలు తీరు చాలా బాధాకరం అని రాకేష్ నాయక్ అన్నారు.మహిళలపై జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా వంటి విషయాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీస్ వ్యవస్థ, కొన్ని సందర్భాల్లో బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టి నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం దారుణమని ఆయన విమర్శించారు. అలాగే, దేశంలో మతపరమైన వివక్ష కొనసాగడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. రాజ్యాంగపరంగా పాలన చేయాల్సిన పాలకులు, రాజ్యాంగానికి లోబడి న్యాయబద్ధంగా నడుచుకోవాల్సిన అధికారులు, చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రాన్ని విస్మరించి, మైనార్టీ వర్గాల పట్ల వివక్ష చూపడం, వారికి రక్షణ కల్పించకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను, మానవ హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వాలు, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. మానవ హక్కుల నేర నిరోధక సంఘం , మానవ హక్కుల పరిరక్షణ, నేరాల నిరోధం లక్ష్యంగా కృషి చేస్తోంది. ప్రజలకు న్యాయం అందించడంలో, అణగారిన వర్గాలకు అండగా నిలవడంలో ఈ సంస్థ నిరంతరం సేవలు అందిస్తోంది అని వారు అన్నారు. ఈ సమావేశంలో మానవాక్కుల నేర నిరోధక సంఘం జిల్లా అధ్యక్షులు, హై కోర్టు న్యాయవాది భారతి, ఇతర న్యాయవాదులు, సిహెచ్ రమేష్, ఫణీంద్ర , సంఘ సభ్యులు ఉదయ్, పుష్పలత, మీనా,లక్ష్మీ,పవిత్ర, చందన పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు చర్యలు.!

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జూలై 25(వుదయం జిల్లా ప్రతినిధి) : మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా యువతలో చైతన్యం తేవాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పి సీఈవో రామిరెడ్డి,డిఇఓ జ్ఞానేశ్వర్, డి డబ్ల్యు ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ సాంబశివరావు , పోలీసు, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రవాహంతో పొంగిపొర్లుతున్న నల్లవాగు



నిజాంసాగర్, జుల్కై 25(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి సమీపంలో గల నల్లవాగు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నల్లవాగులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. నల్లవాగుకు ఎగువన గల కాకివాగు, పిల్లివాగులోకి జహిరాబాద్, కర్ణాటక తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు భారీగా వర్షపు నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఈ కాకివాగు, పిల్లివాగులు వర్షపు నీటితో నిండుకోగా అందులో నుండి వచ్చే వరదనీరు నల్లవాగులోకి వచ్చి పూర్తిగా నిండుకుంది. నల్లవాగుకు గల ఎడమకాలువ మాగి, గోర్గల్, ఒడ్డేపల్లి గ్రామాలలో పంటలకు సాగునీరు అందిస్తుండగా కుడికాలువ ద్వారా బ్రాహ్మణపల్లి, మారేపల్లి, అచ్చంపేట్ గ్రామాల పరిధిలోని పంటపొలాలకు సాగునీరు అందిస్తుంది. వాగులు పొంగి పొర్లుతుండడంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

## బొగత జలపాతం వద్ద తగ్గని వరద ఉధృతి

ములుగు, జూలై 25(వుదయం ప్రతినిధి): ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి లోని బొగత జలపాతం కు శుక్రవారం ఉదయం వరకు వరద తాకిడి అలాగే ఉంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో జలపాతం ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుంది. అటవీశాఖ ఉన్నతాధికారులు ఈనెల 26 వరకు జలపాతం సందర్శన నిలిపివేసిన విషయం తెలిసిందే. వరద ఇలాగే కొనసాగితే మరికొన్ని రోజులు సందర్శన నిలిపివేయనున్నట్లు అటవీశాఖ అధికారులు వెల్లడించారు.

# రైతులకు మంచి సేవలు అందించేందుకు కృషి

ముథోల్, జూలై 25(వుదయం ప్రతినిధి): రైతులకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని జన్నారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం జన్నారంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై పాలకవర్గ సభ్యులు చర్చించారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పసివుల్లా, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం సముదాయం పరిశీలించిన మున్సిపల్ డీఈ

నిర్మల్, జూలై 25(వుదయం ప్రతినిధి):కురుస్తున్న వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు నిర్మల్ మున్సిపల్ డీఈ హరి భువన్ ఎల్లపల్లి డబుల్ బెడ్ రూం సముదాయాన్ని శుక్రవారం సందర్శించారు. కుండపోత వర్షాల కారణంగా డబుల్ బెడ్ రూం సముదాయ పరిసరాలు దుర్గంధ భరితంగా మారుతున్నాయి. పారిశుద్ధ్యం క్లోరినేషన్, ఫాగింగ్ లు చేపడతామన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఇందులో మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ ముజాహిద్ అలీ, రఫీ ఖురేషి, సయ్యద్ మజహర్ లు ఉన్నారు

# నేటి నుంచి కొండగట్టులో శ్రావణ సప్తహా ఉత్సవాలు

కరీంనగర్,జూలై 25(వుదయం ప్రతినిధి):కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి శ్రావణ సప్తహా ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఈఓ శ్రీకాంత్ రావు తెలిపారు. ఏడు రోజులపాటు నిర్వహించే వేడుకల్లో స్వామి వారికి ఫల పంచామృత అభిషేకం, సహస్ర కుంకుమార్చన, పట్టు వస్త్రాలంకరణ,

అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి, అమ్మవారికి అభిషేకాలు, సహస్ర నామార్చన, తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు, వేద పండితులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ఎంఆర్ఓ కు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం

నారాయణఖేడ్, జూలై 25(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల తహసీల్దార్ కు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వారు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఏషప్ప, యుటీఎఫ్ మండల అధ్యక్షులు జ్యోతిర్లింగం, ఈటీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రాములు, టీపీటీఎఫ్ విజయ్ కుమార్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మచందర్, అశోక్, వెంకటేశం, రవీందర్, రామకృష్ణారెడ్డి, మల్లికార్జున్, విట్టల్, రాజు, తదితర ఉపాధ్యాయులందరు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళ గుర్తింపు



నిజాంసాగర్, జుల్కై 25(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలకేంద్రంలో ఓ గుర్తు తెలియని మతిస్థిమితం సరిగా లేని మహిళను గుర్తించినట్లు పోలీసు, వైద్యశాఖ అధికారులు తెలిపారు. నిజాంసాగర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా ఓ మహిళ తిరుగుతుండడాన్ని గుర్తించి ఆ మహిళ ఆరోగ్య, భద్రత దృష్ట్యా ఆ మహిళను జిల్లాకేంద్రంలో గల మహిళా శిశు సంక్షేమశాఖ కామారెడ్డి వారిని సంప్రదించి శుక్రవారం ఆ మహిళను వారి సహకారంతో హైదరాబాద్‌లోని మానసిక వికలాంగుల సంక్షేమ గృహానికి తరలించడం జరిగిందని పేర్కొన్నారు.

# యువత ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉండాలి...

## నేటి డిజిటల్ యుగంలో యువత నైపుణ్యతను అధికమించాలి

## ఎమ్మెల్యే కూచ్చుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జూలై 25 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీపంలో శుక్రవారంనాడు..... శుభం డిజిటల్ ఈ - సేవ మరియు సి ఎస్ సి కామన్ సర్వీసెస్ సెంటర్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్ని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ యువతను నైపుణ్యాలను ఉద్దేశించి ప్రసంగించారు.నేటి సమాజానికి యువ వికాసమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.. ఉద్యోగమే ఆధారం కాదు నైపుణ్యత కలిగి ఉంటే ఏ రంగంలో అయినా రాణించవచ్చు. నేటి డిజిటల్ యుగంలో ఏఐ చార్జి జిపిటి లాంటి క్రియేటివిటీ సాధారణ మానవుడి క్రియేటివిటీ తప్ప మరొకటి కాదు ఇలాంటి క్రియేటివిటీ ప్రపంచ అభివృద్ధి లో భాగంగా దేశ నవ నిర్మాణమే లక్ష్యం గా నేటి యువత నిరంతరంగా అన్వేషణలు జరగాలని అందుకు ప్రభుత్వ ప్రోత్సహం అనునిత్యం అండగా తోడుగా ఉంటుందని అన్నారు. ఉద్యోగ సాధనలో భాగంగా తమ తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుంటూ నవ సమాజానికి మేల్కొల్పిన వారు అవుతారని తదనుగుణంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఒక నూతన ఉత్తేజ

## ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సానిటేషన్ చేపట్టాలని, రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత ఆసుపత్రి అధికారులను ఆదేశించారు.





రంగారెడ్డి జిల్లా. జూలై 25(వుదయం ప్రతినిధి): శుక్రవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రంగారెడ్డి జిల్లాలోనిశంషాబాద్ కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి సరిపడా వైద్య సిబ్బందిఉన్నారా? లేదా ? అని అక్కడి మెడికల్ ఆఫీసర్ ను అడిగారు. సిబ్బందిఅవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి,సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. సి.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగితెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, సీజనల్‌వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఆసుపత్రికి రోజు ఎంతమంది అవుట్ పేషంట్, ఇన్ పేషెంట్లు వస్తుంటారనిడాక్టర్ ను ప్రశ్నించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సందర్శించారు.ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని మెడికల్ ఆఫీసర్ నుఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండ వారం రోజుల్లోచర్యలు తీసుకొని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్లోడయాలసిస్ పేషంట్లకు అవసరమైన నీరు అందించుటకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్‌దృష్టికి మెడికల్ ఆఫీసర్ తీసుకొని వచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ

వారం రోజుల్లో నీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ నుఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం వైద్యం, విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టినందున ప్రభుత్వఅంచనాలకు తగిన విధంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సీ వైద్యాధికారి దుర్గలత, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు బారులు



బెల్లంపల్లి, జూలై 25 (వుదయం ప్రతినిది) తాండూరు మండలంలో యూరియా కొరత రైతులను నిరాశకు గురిచేస్తోంది. తాండూరు ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం కార్యాలయానికి యూరియా కోసం రైతులు తరలివచ్చారు. గురువారం సంఘానికి 444బస్తాల యూరియా రాగా శుక్రవారం తెల్లవారుజాము నుండే యూరియా కోసం రైతులు బారులుతీరారు. బస్తా రూ.266లకు విక్రయించారు. ఎకరానికి 2 బస్తాల చొప్పున యూరియా ఇస్తున్నారు. తెల్లవారు జాము నుంచి ఒంటి గంట వరకు నిలబడితే యూరియా దక్కిందన్నారు. ఇదిలాఉండగా మండలంలోని ఎరువుల దుకాణాలు యూరియా అధిక ధరలకు విక్రయిస్తుండడంతో దీంతో రైతులు సహకార సంఘాల వైపే మొగ్గు చూపుతున్నారు. నెలకు ఒక సారి మాత్రమే సహకార సంఘానికి లారీ లోడు వస్తుందని అధికారులు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు వినతి

రామగుండం,జూలై 25(వుదయం ప్రతినిధి):విద్యారంగం మరియు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ప్రతినిధులు వినతి పత్రం ఇచ్చినట్టు శుక్రవారం తెలిపారు. మండల అధ్యక్షులు ఉమామహేశ్వర, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్,

రాష్ట్ర కౌన్సిలర్ సుదర్శన్ రెడ్డి, కమిటీ సభ్యులు స్నేహలత, కళావతి, చంద్రశేఖర్, శ్యామల, శారద, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం, జూలై 25(వుదయం ప్రతినిధి): మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందనే సూచనల నేపథ్యాన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీసు కమిషనర్ సునీల్ దత్ వేర్వేరు ప్రకటనల్లో సూచించారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో చెరువులు, కుంటల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తూ ప్రజలకు అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించినట్లు సీపీ తెలిపారు. జలపాతాల వద్ద సెల్ఫీల కోసం పోయి ఆపదలో చిక్కుకోవద్దని వారు సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు చివరి అవకాశం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ మల్లం నవీన్.



నర్సంపేట జూలై 25(వుదయం ప్రతినిధి): నర్సంపేట తెలంగాణ ఉన్నత విద్య మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరం లో ప్రవేశాలు కల్పించే దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) చివరి అవకాశంగా మరో షెడ్యూల్డ్ ను ప్రకటించిందని నర్సంపేట డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. ఇంటర్ ఉతీర్ణత కలిగి డిగ్రీ లో అడ్మిషన్ తీసుకోని విద్యార్థులకు చివరి అవకాశం కల్పిస్తున్నారని, ఈరోజు నుండి ఈనెల 31 వరకు ఈప్రక్రియ కొనసాగుతుందని, వచ్చేనెల 3 వ తారీఖున సీట్ల భర్తీ ఉంటుందని

6 వ తారీకు వరకు కళాశాల లో రిపోర్టుచేయాలని తెలుపుతూ, దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి సహాయక కేంద్రంలో దోస్త్ కోఆర్డినేటర్ డా. పూర్ణచందర్ని సంప్రదించగలరని పేర్కొన్నారు. కళాశాల సహాయక కేంద్రంలో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కొరకు విద్యార్థుల ఆధార్ కార్డు నెంబర్ వారి మొబైల్ నెంబర్ కు అనుసంధానం చేసుకొని ఉండాలనీ దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు పదవతరగతి మెమో, ఇంటర్ రెండవ సంవత్సరం హాల్ టికెట్ నెంబర్, కుల ధ్రువీకరణపత్రం, ఆదాయధ్రువీకరణపత్రం 01-04-2025 తేదీతరవాత తీసుకొని ఉండాలని తెలిపారు. 3వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో వెంట తీసుకొని రావాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# పెరుగుతున్న పాకాల నీటిమట్టం.

**24.3 అడుగులకు చేరిన పాకాల నీటిమట్టం.**

ఖానాపురంజూలై 25(వుదయం ప్రతినిధి): గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అశోక్ నగర్ శివారులోని పాకాల సరస్సులోకి 24.3 అడుగులకు పాకాల నీటిమట్టం చేరింది.కురుస్తున్న వర్షాలకు పాకాల సరస్సులోకి నీటిమట్టం పెరిగే అవకాశం ఉండడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## భూ నిర్వాసితులపై నమోదైన కేసు కొట్టివేత

సిద్దిపేట, జూలై 25(వుదయం ప్రతినిధి): భూ నిర్వాసితులపై నమోదైన కేసును సిద్దిపేట జిల్లా కోర్టు కొట్టివేసిందని నిర్వాసితులు తెలిపారు. 2022లో అప్పటి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట గౌరవెల్లి భూ నిర్వాసితులు ఆందోళన చేయగా 17మందిపై కేసు నమోదైంది.

అందులో నలుగురు నిర్వాసితులైన తదితరులు 42 రోజులు జైలులో ఉండి కండీషన్ బెయిల్ పై వచ్చారు. సరైన సాక్ష్యాలు లేని కారణంగా భూ నిర్వాసితులపై నమోదైన కేసును కొట్టివేసినట్లు ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ వైకుంఠపురంలో శ్రావణమాస పూజలు

ఆందోల్,జూలై 25(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపురంలో శ్రావణమాస పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దేవాలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం హోమ కార్యక్రమాన్ని జరిపించారు. ఆగస్టు 23వ తేదీ వరకు శ్రావణమాస పూజా కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.




# బిజినెస్





# తగ్గుముఖం పట్టిన బంగారం..

శుక్రవారం వేళ మహిళలకు శుభవార్త అందింది. మగువలకు ప్రియమైన బంగారం ధరల్లో భారీగా తగ్గుదల కనిపించింది. ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 1370 తగ్గగా, 22 క్యారెట్ల బంగారం ధరంపై రూ. 1260 తగ్గింది. దీంతో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,960లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,540ల వద్ద కొనసాగుతోంది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ మరే ఇతర లోహానికి లేదని చెప్పాలి. అందుకే చాలా మంది గోల్డ్ మీద ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు వస్తుంటారు. అంతేకాదు..ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ పసిడి మీద మక్కువే. ఒంటి నిండా బంగారం వేసుకోవాలని ఆశపడుతుంటారు చాలా మంది. మార్కెట్ ఒడిదుడుకులు, బంగారంపై ప్రజల్లో ఉన్న డిమాండ్ మేరకు గోల్డ్ రేట్స్ స్థిరంగా ఉండదు.. ఎప్పటికప్పుడూ మారుతూనే ఉంటాయి. గత కొంతకాలంగా బంగారం ధరల్లో విచిత్రమైన మార్పులు కనిపిస్తున్నాయి.

గడిచిన కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం ధరలు జులై 24,25తేదీల్లో తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం గోల్డ్ ధర ఎలా ఉందంటే. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,110లుగా ఉంది. అదే 22 క్యారెట్ల



10గ్రాముల బంగారం ధర రూ.92,540 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,960 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,540 గా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,00,960 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,540 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 లుగా ఉంది.

# అనిల్ అంబానీకి ఈడీ బిగ్ షాక్..
# 50 కంపెనీలపై సోదాలు..

రిలయన్స్ అనిల్ అంబానీ కంపెనీలపై ఈడీ దాడులు చేసింది. మనీలాండరింగ్ ఆరోపణలపై అనిల్ కంపెనీలపై కేసులు నమోదయ్యాయి. మరి ఈడీ ప్రాథమిక విచారణలో ఏం తేలింది..? దాడుల్లో బయటపడ్డ ఆధారాలేంటి.? విచారణలో తదుపరి పరిణామాలు రిలయన్స్ గ్రూప్‌పై గణనీయమైన ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అనిల్ అంబానీ గ్రూప్ సంస్థలపై మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ మెరుపు దాడులు చేసింది. ముంబై, ఢిల్లీలలోని 35 ప్రాంతాల్లో, 50కి పైగా సంస్థల్లో దాడులు నిర్వహించింది. 25 మంది వ్యక్తుల ఇళ్లల్లోనూ సోదాలు జరిగాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్ 17 కింద ఈడీ సోదాలు చేసింది. 2017-2019 మధ్య యస్ బ్యాంక్ నుంచి రూ.3వేల కోట్ల రుణాలు తీసుకుని దారి మళ్లించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. సీబీఐ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌లతో పాటు సెబీ, నేషనల్ హౌసింగ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ నుంచి అందిన సమాచారం ఆధారంగా దాడులు జరిగాయి. ఈడీ ప్రాథమిక విచారణలో యస్ బ్యాంక్ రుణాల ప్రక్రియలో తీవ్రమైన ఉల్లంఘనలు చోటు చేసుకున్నట్లు తేలింది. ఆర్థికంగా బలహీనమైన సంస్థలకు రుణాలు ఇవ్వడం, సరైన డాక్యుమెంటేషన్ లేకపోవడం, ఒకే చిరునామా, డైరెక్టర్లతో బహుళ సంస్థలు, షెల్ కంపెనీలకు నిధుల మళ్లింపు, లోన్ ఎవర్‌గ్రీనింగ్ వంటి అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. 2018లో 3వేల742కోట్ల రూపాయలు ఉన్న రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కార్పొరేట్ రుణాలు 2019నాటికి 8వేల 670 కోట్లకు పెరగడం సెబీ దృష్టికి వచ్చింది. ఈ రుణాలకు ముందు యస్ బ్యాంక్ ప్రమోటర్ల ఖాతాలకు నిధులు బదిలీ అయినట్లు ఈడీ అనుమానిస్తోంది, ఇది క్విడ్ ప్రో క్వో ఒప్పందం కింద జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. విచారణలో తదుపరి పరిణామాలు రిలయన్స్ గ్రూప్‌పై గణనీయమైన ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పాత కారుకు మంచి ధర రావాలా?

కొత్త కారును కొనుగోలు చేయాలనే ఉత్సాహంలో ఉంటే, మీ పాత కారును విక్రయించాలనుకుంటే, మీ పాత కారుకు మంచి ధరను పొందడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి. మీరు మీ పాత కారును ఎవరికైనా విక్రయించినప్పుడు అది. చాలా మందికి కారు కొనుగోలు చేయాలనే కల ఉంటుంది. కొందరేమో వారి వద్ద ఉన్న పాత కారును అమ్మేసి కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. అయితే మీ పాత




కారు మంచి ధరకు అమ్ముడు పోవాలంటే కొన్ని ట్రిక్స్‌ను పాటించడం మంచిదంటున్నారు టెక్ నిపుణులు. అప్పుడే మీ పాత కారుకు అద్భుతమైన రేట్ వచ్చే అవకాశం ఉంటుంది.

మీరు కొత్త కారును కొనుగోలు చేయాలనే ఉత్సాహంలో ఉంటే, మీ పాత కారును విక్రయించాలనుకుంటే, మీ పాత కారుకు మంచి ధరను పొందడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి. మీరు మీ పాత కారును ఎవరికైనా విక్రయించినప్పుడు అది పాతదని, ఇంజిన్ పనిచేయడం లేదని, సమస్యలున్నాయని చెప్పడం తరచుగా వింటుంటాము. మీడియా నివేదికల ప్రకారం.. దేశంలో సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది.

పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పెట్రో ధరలు నిరంతరం పెరగడమే ఇందుకు కారణం. మీరు కూడా మీ కారును విక్రయించాలనుకుంటే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. తద్వారా మీరు కారుకు మంచి ధరను పొందవచ్చు. మీ కారును కండీషన్‌గా ఉంచుకుంటే ఎవరికైనా విక్రయించవచ్చు. డీలర్‌కు విక్రయించవచ్చు లేదా డీలర్‌షిప్‌కు తిరిగి ఇవ్వవచ్చు. కారు రూపురేఖలతోనే ఫస్ట్ ఇంప్రెషన్ ఏర్పడింది. కారు రూపాన్ని చూడటం ద్వారా ఒక నమ్మకం ఏర్పడుతుంది. దాని ఆధారంగా అతను దానిని కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటాడు. అందువల్ల మీరు మీ కారు లోపలి, వెలుపలి భాగాన్ని సరిగ్గా ఉంచడం చాలా ముఖ్యం. దీనితో మీరు మీ కారును అమ్మడం ద్వారా మంచి డబ్బు పొందవచ్చు.కారును ఎప్పటికప్పుడు సర్వీస్ చేయాలి. ఇంజన్ ఆయిల్, కూలెంట్ టాప్-అప్, ఫ్యూయల్ ఫిల్టర్‌ని క్రమం తప్పకుండా మార్చాలి. ఇది కారును మంచి స్థితిలో ఉంచుతుంది. ఇది మంచి ధరను పొందే అవకాశాలను పెంచుతుంది. కొన్నిసార్లు మీరు కారుపై ఉన్న చిన్న పాటి గీతలు మీ కారు ధరను తగ్గించేలా చేస్తాయి. మీరు కారును విక్రయించడానికి వెళ్ళినప్పుడు, గీతలు ధరను మాత్రమే తగ్గిస్తాయి. చిన్న చిన్న డెంట్లను వెంటనే సరిచేయండి.

# మళ్లీ లేఆఫ్స్‌కు సిద్ధమవుతున్న ఇంటెల్..




ప్రముఖ చిప్ మేకర్ ఇంటెల్ భారీగా లేఆఫ్స్‌కు సిద్ధమవుతోంది. ఈ మారు ఏకంగా 25 వేల మందిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటివరకూ ఇంటెల్ 15 శాతం మంది (15 వేలు) ఉద్యోగులను తొలగించింది. గతేడాది కూడా 15 వేల మంది ఉద్యోగులను సాగనంపింది. ఇక లేఆఫ్స్ తప్పవని ఇంటెల్ ఇటీవల రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ప్రకటించింది. సంస్థ క్లిష్టపరిస్థితుల్లో ఉన్న విషయాన్ని సీఈఓ లిప్ బూ టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

సంస్థలో కార్యకలాపాలు మరింత సులభతరం చేసేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి దశలో బాధ్యతాయుత వైఖరిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో ఇంటెల్ ఖర్చులను తగ్గించుకునేందుకు పలు చర్యలు చేపడుతోంది. జర్మనీ, పోలాండ్‌లో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణాల ప్రణాళికలను పక్కన పెట్టింది. అమెరికాలోని ఓహాయో రాష్ట్రంలో మొదలెట్టిన నిర్మాణాల కార్యకలాపాలు కూడా మందకొడిగా సాగుతున్నాయి. మరోవైపు, కోస్టారికాలోని కార్యకలాపాలను మలేషియా, వియత్నాంలకు బదిలీ చేసింది. నిర్వహణ ఖర్చులు తగ్గించుకుని, ఉత్పాదకత పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ఇంటెల్ పేర్కొంది. ఈ ఏడాది వార్షిక నిర్వహణ ఖర్చులను 17 బిలియన్ డాలర్లకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సంస్థ ఏప్రిల్‌లో పేర్కొంది. వచ్చే ఏడాదికి ఖర్చులను 16 బిలియన్ డాలర్లకు తగ్గిస్తామని వెల్లడించింది. ఈ దిశగా మంచి పురోగతి సాధిస్తున్నట్టు కూడా ఇంటెల్ గురువారం పేర్కొంది. ఇటీవల వెల్లడించిన త్రైమాసిక ఫలితాల్లో ఇంటెల్ 2.9 బిలియన్ డాలర్ల నష్టాలు చవిచూసింది. ఆదాయం మాత్రం 12.9 బిలియన్ డాలర్ల వద్దే ఉండిపోయింది. అయితే, ఈ త్రైమాసికంలో ఆదాయం 13.6 బిలియన్ డాలర్ల వరకూ ఉండొచ్చని సంస్థ అంచనా వేస్తోంది.

# భారత వృద్ధికి టారిఫ్‌ల దెబ్బ
# ఈ ఏడాది 6.5 శాతమే

భారత వృద్ధి రేటు అంచనాలకు ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) కోత పెట్టింది. ఏడీబీ తన తాజా ఆసియన్ డెవలప్‌మెంట్ అవుట్‌లుక్ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత జీడీపీ 6.5 శాతానికే పరిమితం కానుంది. ఇంతక్రితం ఈ అంచనా 6.7 శాతంగా పేర్కొంది. అమెరికా ఇటీవల అమలు చేసిన టారిఫ్ విధానాలు భారత ఎగుమతులను ప్రభావితం చేయడమే ఈ తగ్గింపుకు ప్రధాన కారణం. అయినప్పటికీ.. బలమైన దేశీయ డిమాండ్, అనుకూల రుతుపవనాలు, దృఢమైన




సేవల రంగం భారతదేశాన్ని ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలబెడతాయని ఏడీబీ పేర్కొంది. వచ్చే ఏడాది 2026-27లో 6.7 శాతం వృద్ధి ఉండొచ్చని తెలిపింది. అమెరికా టారిఫ్‌లు, సరఫరా గొలుసు ఆటంకాలు భారత ఎగుమతులు, విదేశీ పెట్టుబడులపై ప్రభావం చూపుతున్నాయి. కొత్త టారిఫ్‌లకు తోడు విధాన అనిశ్చితి ఎగుమతులను పరిమితం చేస్తున్నాయి. భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు, సరఫరా గొలుసు ఆటంకాలు వృద్ధిని ప్రభావితం చేయనున్నాయి. టారిఫ్‌లు, విధాన మార్పులు విదేశీ పెట్టుబడులను ఆలస్యం చేయనున్నాయి. అయితే.. గ్రామీణ ఆదాయాల మెరుగుదల, మంచి వ్యవసాయ ఉత్పత్తి, ప్రభుత్వ మౌలిక సదుపాయ ఖర్చు బాహ్య ఒత్తిళ్లను తట్టుకోవడానికి సహాయపడతాయి. 2025-26లో ద్రవ్యోల్బణం 3.8 శాతంగా ఉండొచ్చు. మెరుగైన ఆహార ఉత్పత్తి వల్ల ధరలు తగ్గుముఖం పడతాయని ఏడీబీ అంచనా వేసింది. గ్లోబల్ పరిస్థితులు స్థిరపడితే పెట్టుబడి విశ్వాసం మెరుగు పడుతుందని విశ్లేషించింది.

2026లో ఆసియా 4.6 శాతం పెరగొచ్చు. ఇంతక్రితం ఈ అంచనా 4.7 శాతంగా ఉంది.

# హెచ్‌డీఎఫ్‌సీ ఖాతాదారులకు అలర్ట్..

## రాత్రి నుంచి సేవలు నిలిపివేత..

ఈ అంతరాయం సమయంలో మీ అన్ని లావాదేవీలకు PayZapp వాలెట్‌ని ఉపయోగించమని బ్యాంకు సిఫార్సు చేస్తోంది. తమ సేవలను మరింతగా మెరుగుపరచడానికి సర్వర్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు బ్యాంకు తెలిపింది. బ్యాంక్ ఖాతాదారులకు ఒక కీలక అప్‌డేట్ వచ్చింది. బ్యాంకింగ్ సేవల్లో అంతరాయం ఏర్పడనున్నట్లు వెల్లడించింది. జూలై 24వ తేదీన రాత్రి 10 గంటల నుంచి 25వ తేదీ తెల్లవారు జాము గంటల వరకు 6 గంటల పాటు బ్యాంకుకు సంబంధించిన సేవల్లో అంతరాయం ఏర్పడనున్నట్లు బ్యాంకు సూచించింది. కస్టమర్లు కొన్ని గంటల పాటు లావాదేవీలలో సమస్యలను ఎదుర్కొంటారు. సిస్టమ్ నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంలో హెచ్‌డీఎఫ్‌సీ




బ్యాంకు యాప్‌లోని సేవలను అంతరాయం ఏర్పడనుంది. అలాగే ఈ అంతరాయం సమయంలో మీ అన్ని లావాదేవీలకు PayZapp వాలెట్‌ని ఉపయోగించమని బ్యాంకు సిఫార్సు చేస్తోంది. తమ సేవలను మరింతగా మెరుగుపరచడానికి సర్వర్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు బ్యాంకు తెలిపింది. ఈ విషయం బ్యాంకు తన వినియోగదారులకు మెయిల్ కూడా పంపినట్లు తెలిపింది. సేవలను మరింతగా మెరుగు పర్చేందుకు వినియోగదారులు సహకరించాలని బ్యాంకు కోరింది.

# జాతీయం - అంతర్జాతీయం



## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్

హిందూత్వ సిద్ధాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు వి.డి. సావర్కర్‌పై 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలయింది. అయితే ఆ కేసులో మహారాష్ట్రలోని నాసిక్ కోర్టు గురువారం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆర్.సి.నర్వాడియా ముందు వీడియో ద్వారా హాజరయిన లోక్‌సభలోని ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ 'నిర్దోషిని' అని వాదించారు. నాసిక్‌కు చెందిన దేవేంద్ర భుటాడ తన లాయర్ మనోజ్ పింగ్లే ద్వారా ఇండియన్ పినల్ కోడ్ 500, 504 కింద క్రిమినల్ పరువు నష్టం కేసు వేశారు. రాహుల్ గాంధీ తాను నిర్దోషినని వాదించాక, ఆయన తరఫు న్యాయవాది ఆయనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. హింగోలిలోని విలేకరుల సమావేశంలో, 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ 'సావర్కర్ ముకులిత హస్తాలతో తనను విడుదలచేయమని కోరారు, తర్వాత తాను బ్రిటిష్ ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేస్తానని అన్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు' అని ఫిర్యాదుదారుడు తన పరువునష్టం దావాలో పేర్కొన్నారు. సావర్కర్ మనుమడు పూణేలో దాఖలు చేసిన మరో పరువు నష్టం దావాను కూడా రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్నారు.

## బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్యం



చరిత్రాత్మకమైన భారీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారతదేశం, బ్రిటన్ గురువారంనాడు సంతకాలు చేశాయి. దీని ద్వారా ఉభయదేశాల మధ్య ఏటా 34 బిలియన్ అమెరికా డాలర్ల మేరకు వాణిజ్యం జరుగుతుందని భావిస్తున్నారు 2020లో యురోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలగిన తర్వాత ఒకదేశంతో కుదుర్చుకున్న అతి పెద్ద వాణిజ్య ఒప్పందం ఇదే. లండన్ లో భారత ప్రధాని మోదీ, బ్రిటీష్ ప్రధాని కీర్ స్టార్మర్ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఈ ఒప్పందం కుదిరింది. బ్రిటన్ విదేశీ వ్యాపారం, వాణిజ్య శాఖ మంత్రి జోనాథన్ రేనాల్డ్స్, భారత వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. బ్రిటన్ లో రెండురోజుల అధికార పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ , బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తో కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఉభయదేశాల మధ్య కుదిరిన ఫ్రీ ట్రేడ్ ఒప్పందం రెండుదేశాల పురోభివృద్ధికి ప్రాతిపదిక కాగలదని అన్నారు. దీంతో వాణిజ్యం ఇమ్మడి ముమ్మడిగా పెరుగుతుందని వివరించారు. ఉభయదేశాలకు ఇది చరిత్రలో గుర్తుండి పోయే రోజు అంటూ, పలు ఏళ్ల కృషి ఫలితంగా రెండు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం సాకారమైందని మోదీ అన్నారు. ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, భారతీయ వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఇండనీరింగ్ ఉత్పత్తులు, పాదరక్షలు, సముద్ర ఆహార ఉత్పత్తులకు బ్రిటన్ లో చక్కటి మార్కెట్ లభిస్తుందని, భారతీయ వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పరిశ్రమకు మార్కెట్‌లో కొత్త అవకాశం లభిస్తుందని ప్రధాని అన్నారు. ముఖ్యంగా ఈ ఒప్పందంతో భారతీయ యువత, రైతులు మత్స్యకారులు, పరిశ్రమల రంగాలకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. భారతదేశంలోని ప్రజలు కూడా బ్రిటన్ లో పరిశ్రమలు తయారు చేసిన వైద్య పరికరాలు, ఏరో స్పేస్ విడిభాగాలు, ఇతర ఉత్పత్తులను సరసమైనధరలకు పొందగలరని మోదీ తెలిపారు. బ్రిటీష్ ప్రధాని స్టార్మర్ మాట్లాడుతూ ఈ వాణిజ్య ఒప్పందం వల్ల ఉభయదేశాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, సంబంధాలు మెరుగవుతాయని అన్నారు.

## ఇండియన్స్‌కు జాబ్స్ ఇవ్వొద్దు



గూగుల్, మైక్రోసాఫ్ట్, వంటి భారీ టెక్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడం ఆపి, అమెరికన్లపై దృష్టి పెట్టాలని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బలమైన సందేశం పం పారు. ఆయన బుధవారం వాషింగ్టన్ డీసీలో జ రిగిన ఏఐ సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్య లు చేశారు. టెక్ కంపెనీల గ్లోబలిస్ట్ మైండ్‌సెట్ ను ఆయన విమర్శించారు. చాలా మంది అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదన్న భావన లో ఉన్నట్టు పేర్కొన్నారు. దేశంలో లభించిన స్వేచ్ఛను వాడుకొని చాలా టెక్ కంపెనీలు ఇత ర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. తన పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయని చెప్పారు. " మన దేశం లోని చాలా భారీ టెక్ కంపెనీలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ భారతీ య ఉద్యోగులను నియమించుకుంటూ ఐర్లాండ్‌ను అడ్డం పెట్టుకుని తక్కువ లాభాలు చూపు తూ స్వేచ్ఛను అనుభవించాయి.

ఆ విషయం మీకు తెలుసు. అక్కడి ప్రజల అవకాశాలను ప ట్టించుకోకపోవడం నిర్లక్ష్యం చేయడం వంటివి చేశారు. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశ భక్తి అవసరం. ఇక్కడ ఉన్న టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే . దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పనిచేయాలి. మీరూ అది చేయాలి. అదే నేను కోరుతున్నాను" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సదస్సులో ట్రంప్ మేథకు సంబంధించి మూడు కీలక ఆదేశాలపై సంతకాలు చేశారు. ఏఐకు ఉన్న ఆటంకాలను తొలగించడం, అభివృద్ధిని వేగవంతం చేయడం, ఇక ప్రభుత్వ నిధులు పొందుతున్న సంస్థలు తయారు చేసే ఏఐ టూల్స్ రాజకీయంగా తటస్థ వైఖరితో ఉండేలా చూడటం వంటి అంశాలున్నాయి.

## కరువు రక్కసి కాటేస్తోంది

ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమంతో గాజాలో ఆకలి కేకలు మిన్నంటు తున్నాయి. అన్నార్తుల ఆర్తనాదాలతో నగరం ప్రతిధ్వనిస్తోంది. ఎక్కడ చూసినా కరువు విలయతాండవం చేస్తోంది. రెండు లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు ఆహార అభద్రతతో కొట్టుమిట్టాడుతున్నారని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో యునిసెఫ్ ఇటీవల విడుదల చేసిన పోస్ట్ తెలిపింది. వారంతా తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే గాజాలో పెద్ద ఎత్తున ఆకలి మరణాలు సంభవిస్తాయని వందకు పైగా ఎన్జీఓలు హెచ్చరించాయి. గాజాలో తొమ్మిది లక్షల మంది చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. వీరిలో 70,000 మంది ఇప్పటికే పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. గాజాలోని పేషెంట్స్ ఫ్రండ్స్ బెనెవొలెంట్ సొసైటీ ఆస్పత్రి వార్డులోకి వెళితే ఒళ్లు గగుర్పొడిచే దృశ్యాలు కన్పిస్తున్నాయి. డొక్కలు ఎండిపోయి, అస్థిపంజరాలుగా కన్పిస్తున్న పిల్లలతో ఆ ఆస్పత్రి కిటకిటలాడుతోంది. పడకలు చాలకపోవడంతో ఒక్కో బెడ్‌పై ఇద్దరేసి పిల్లలను ఉంచుతున్నారు. ప్రస్తుతం గాజా నగరంలో చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించే బృందాలు రెండు మాత్రమే ఉన్నాయి. ప్రతి రోజూ 200 మందికి పైగా పిల్లలు చికిత్స కోసం ఆస్పత్రిలో చేరుతున్నారు. గాజాకు అత్యవసర సహాయ సామగ్రి చేరకుండా ఇజ్రాయిల్ దళాలు అష్టదిగ్బంధం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) అధిపతి తెలిపారు. సహాయాన్ని అడ్డుకోవడం, ఆంక్షలు విధించడం వంటి చర్యల కారణంగా గాజాలో ఆకలి సంక్షోభం తీవ్రతరమవుతోందని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రాస్ అద్హనమ్ గేబ్రియేసస్ హెచ్చరించారు. ఆహార సరఫరాలను మార్చి నుంచే ఇజ్రాయిల్ అడ్డుకోవడంతో ప్రస్తుతం గాజాలో ఆహార నిల్వలు అడుగంటుతున్నాయి. మేలో ఆంక్షలను పాక్షికంగా తొలగించినప్పటికీ సరఫరాలూ అరకొరగానే ఉన్నాయి. ఆహారం కోసం వేచి ఉన్న ప్రజలపై ఇజ్రాయిల్ సైనికులు జరుపుతున్న కాల్పుల్లో మే నుంచి ఇప్పటి వరకూ వెయ్యి మందికిపైగా మరణించారని ఐక్యరాజ్యసమితి తెలిపింది.

## ముంబై పేలుళ్ల కేసులో బాంబే హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ : ముంబై బాంబు పేలుళ్ళ కేసులో ఇచ్చిన తీర్పు అమలుపై సుప్రీం కోర్టు స్టే విధించింది. 2006లో జరిగిన ముంబై రైలు పేలుళ్ళ కేసులో నిందితులుగా వున్న 12మందినీ నిర్దోషులుగా విడిచిపెడుతూ బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చింది. దానిపై మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో అప్పీల్ చేసింది. ఆ అప్పీల్‌ను విచారించిన సుప్రీం, ఈ కేసులో ఇచ్చిన తీర్పును ఇతర కేసుల్లో చట్టపరమైన ఉదాహరణగా చూపాల్సిన అవసరం లేదని పేర్కొంది.

మహారాష్ట్ర సంఘటిత నేరాల నియంత్రణా చట్టం (మోకా) కింద నమోదైన కేసులపై విచారణ సాగుతున్న సందర్భంలో ఈ కేసు తీర్పును ఉదాహరణగా చూపరాదని పేర్కొంది. అలాగే ఇప్పుడు బాంబే హైకోర్టు తీర్పుపై స్టే ఇచ్చినందున జైలునుండి విడుదలైన నిందితులందరూ మళ్ళీ లొంగిపోవాల్సిన అవసరం లేదని కూడా ఈ సందర్భంగా సుప్రీం స్పష్టం చేసింది. జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన బెంచ్ ముందు మహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, తీర్పు అమలుపై తాత్కాలికంగా స్టే విధించాలని కోరారు. బాంబే హైకోర్టు తీర్పులోని న్యాయపరమైన తప్పులు మోకా కింద ఇతర కేసుల విచారణను ప్రభావితం చేయరాదని అందువల్ల ఆ తీర్పు అమలుపై స్టే విధించాలని కోరుతున్నామన్నారు.

"వారిని వెనక్కి జైలుకు తీసుకురావడానికి మేం స్టే కోరడం లేదు. అది మా ఉద్దేశ్యం కూడా కాదు, కానీ చట్టానికి సంబంధించి హైకోర్టు ఇచ్చిన కొన్ని నిర్ధారణలు మోకా కింద సాగుతున్న విచారణలను ప్రభావితం చేస్తున్నాయని సొలిసిటర్ జనరల్ పేర్కొన్నారు.

## బీహార్‌లో 61 లక్షలకు పైగా ఓటర్లు అవుట్!




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న బీహార్‌లోని ఎస్ఐఆర్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. శుక్రవారంతో ఈ ప్రక్రియ ముగియనుంది. అయినా ఇంకా అవసరమైన పత్రాలు సమర్పించని వారు సుమారు ఏడు లక్షల మంది ఉన్నారు. ఎన్నికల కమిషన్ గురువారం వెల్లడించిన సమాచారం ప్రకారం 91.32 శాత మంది (7.21 కోట్ల మంది) ఓటర్లు ఇప్పటి వరకూ గణన ఫారంలు సమర్పించారు. వీటిని స్వీకరించి డిజిటలైజ్ చేసినట్లు ఇసి తెలిపింది. వీరు పేర్లన్నంటినీ కూడా ఆగస్టు 1న ప్రచురించే ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చనున్నారు. ఈ ఏడాది జనవరి ఓటర్ల జాబితా ప్రకారం రాష్ట్రంలో 7,89,69,844 మంది ఓటర్లు ఉన్నారు. ఈ జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రకారం సవరణ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇసి సమాచారం ప్రకారమే వీరిలో 7.21 కోట్ల మంది ఫారంలు సమర్పించారు. 21.6 మంది మరణించిన ఓటర్లు కాగా, మరో 31.5 లక్ష మంది ఓటర్లు రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారు. ఏడు లక్షమంది ఓటర్లు గణన ఫారంలు సమర్పించలేదు. ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్న ఓటర్లు ఏడు లక్షల మంది, గుర్తించలేని ఓటర్లు లక్ష మంది ఉన్నారని ఇసి తన సమాచారంలో వెల్లడించింది. దీని ప్రకారం ఆగస్టు 1న ప్రచురించే ఈ జాబితాలో ఈ 61 మంది పేర్లను తొలగించనున్నారు. ఎస్ఐఆర్ మార్గదర్శకాల ప్రకారం నూతన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తరువాత ఈ జాబితా కాపీని రాష్ట్రంలోని 12 ప్రధాన రాజకీయపార్టీలకు అందిస్తారు. అలాగే ఇసిఐ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచుతారు. ఇప్పటికే బూత్‌స్థాయి ఓటర్ల జాబితాను, ఫారాలు నింపని ఓటర్లు, మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల జాబితాను ఈ నెల 20న అన్ని రాజకీయ పార్టీలతో ఇసి పంచుకుంది. వీటిపై అభ్యంతరాలు తెలపాలని కోరింది.అలాగే, ముసాయిదా జాబితాపై కూడా అభ్యంతరాలను ఏ ఓటరైనా, లేదా ఏ రాజకీయ పార్టీ అయినా కూడా సెప్టెంబర్ 1 వరకూ ఫిర్యాదు చేయవచ్చునని ఇసి చెబుతోంది. కాబట్టి ముసాయిదా జాబితాను ఆగస్టు 1న విడుదల చేసినా జాబితాలో ఓటర్లను చేర్చడం, తొలగించడం సెప్టెంబరు 1 వరకూ కొనసాగుతుందని ఇసి తెలిపింది. కాగా, ఎస్ఐఆర్‌పై వస్తున్న విమర్శలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ మాట్లాడుతూ మరణించిన వారి పేర్లు, ఇతర ప్రదేశాల నుంచి వారి పేర్లు జాబితాలో చేర్చాలా అని ప్రశ్నించారు.

## కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత

న్యూఢిల్లీ : ఓబీసీ, ఎస్టీ కేటగిరీల కింద కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు మంజూరైన ప్రొఫెసర్ పోస్టులలో 80 శాతానికి పైగా ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది. రాజ్యసభలో ఆర్జేడీ సభ్యుడు మనోజ్ కుమార్ ఝా అడిగిన ప్రశ్నకు విద్యా శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ సమాధానమిస్తూ కేంద్ర విశ్వవిద్యాలయాలలో కేటగిరీల వారీగా మంజూరైన, భర్తీ చేసిన ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల సమాచారాన్ని తెలియజేశారు.

దాని ప్రకారం%ొ%ఓబీసీ కేటగిరీ కింద 423 ప్రొఫెసర్ పోస్టులు మంజూరు కాగా కేవలం 84 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయి. ఎస్టీ కేటగిరీలో 144 పోస్టులు మంజూరు కాగా 24 భర్తీ అయ్యాయి. అంటే 83 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్న మాట. ఎస్సీ కేటగిరీలో 308 ప్రొఫెసర్ పోస్టులు మంజూరైతే 111 పోస్టులను భర్తీ చేశారు. ఈ కేటగిరీలో 64 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి అందజేసిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇక జనరల్ కేటగిరీ విషయానికి వస్తే 1,538 పోస్టులు మంజూరు కాగా 935 భర్తీ అయ్యాయి. ఈ కేటగిరీలో 39 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల ఖాళీలకు సంబంధించి ఎస్టీ కేటగిరీలో 307 పోస్టులకు 108, ఓబీసీ కేటగిరీలో 883 పోస్టులకు 275 భర్తీ అయ్యాయి. జనరల్ కేటగిరీలో 3,013 పోస్టులు మంజూరు కాగా 2,533 పోస్టులను భర్తీ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల విషయానికి వస్తే ఖాళీలు తక్కువగానే ఉన్నాయి. ఓబీసీలలో 2,382 పోస్టులకు 1,838, ఎస్టీలలో 704 పోస్టులకు 595, ఎస్సీలలో 1,370 పోస్టులకు 1,180 పోస్టులు భర్తీ అయ్యాయి. జనరల్ కేటగిరీలో 6,285 పోస్టులకు 5,786 పోస్టులను భర్తీ చేశారు. మొత్తంగా చూస్తే దేశంలోని 56 సెంట్రల్ యూనివర్సిటీలలో 18,951 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో 10,836 జనరల్ కేటగిరీకి, 2,310 ఎస్సీ కేటగిరీకి, 1,155 ఎస్టీ కేటగిరీకి, 3,688 ఓబీసీ కేటగిరీకి చెందినవి. మంజూరైన 18,951 పోస్టులలో 14,061 పోస్టులను భర్తీ చేశారు. వీటిలో 9,254 జనరల్ కేటగిరీ, 1,599 ఎస్సీ, 727 ఎస్టీ, 2,197 ఓబీసీ కేటగిరీకి చెందినవి.

## రష్యాలో కుప్పకూలిన విమానం



రష్యాకు చెందిన ఏఎన్-24 విమానం రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి చైనా సరిహద్దుల్లోని తూర్పు ప్రాంతంలో కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 49 మంది వరకు ప్రయాణికు లు ఉన్నారని తెలుస్తోంది. తొలుత విమానం అదృశ్యమైనట్టు వార్తలు రాగా, కాసేపటి క్రితమే కూలిపోయిందని అధికారులు నిర్ధరించారు. రష్యన్ వార్తా కథనాల ప్రకారం, గురువారం తెల్లవారుజామున 49 మంది ప్రయాణికులతో వెళుతున్న రష్యా విమానం తొలుత అదృశ్యమయ్యింది. సైబీరియా చెందిన అంగారా ఎయిర్‌లైన్స్ ఏఎన్-24 విమానం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్దిసేపట్లో ల్యాండింగ్ అయ్యే సమయానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లతో విమనానికి సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన యంత్రాంగం వెంటనే ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టింది. అదృశ్యమైన కొద్దిసేపటికే రష్యా అత్యవసర పరిస్థితుల మంత్రిత్వ శాఖ విమానం "కాలిపోతున్న ఫ్యూజ్‌లేజ్"ను కనుగొన్నట్టు తెలిపింది. అయితే ఆ విమానం ల్యాండ్ అయ్యేందుకు 15 కిలోమీటర్ల దూరంలో ఉండగా కూలిపోయినట్టు అధికార వర్గాలు తెలిపాయి. చైనా సరిహద్దుల్లోని టిండా విమానాశ్రయానికి చేరువలోనే విమాన ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో విమానంలో ఐదుగురు పిల్లలు, ఆరుగురు సిబ్బందితో సహా 43 మంది ప్రమాణికులు ఉన్నారని రష్యన్ మీడియా కథనాలు తెలిపాయి. సహాయ చర్యల కోసం ప్రత్యేక దళాలను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. కాగా, ఘటనాస్థలంలో భారీగా మంటలు చెలరేగాయి. రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా అది విఫలం కాగా, మరోసారి ల్యాండింగ్ చేసేటపుడు ప్రమాదానికి గురైనట్టు తెలుస్తోంది.

## థాయ్, కాంబోడియా సైనిక ఘర్షణలు..

థాయ్, కాంబోడియా సైనికుల మధ్య గురువారం తీవ్రస్థాయి ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనల్లో కనీసం 11 మంది మృతి చెందారు. వీరిలో ఎక్కువ మంది పౌరులే అని వెల్లడైంది. సరిహద్దుల వెంబడి అనేక చోట్ల ఇరుపక్షాల మధ్య చిన్న పాటి ఆయుధాలు, రాకెట్లతో పరస్పరం దాడులు జరిగాయి, థాయ్‌లాండ్ ఓ దశలో విమానాలతో కూడా బాంబులు కురిపించింది. ఉదయం ఆరంభమైన పరస్పర కాల్పులు తీవ్రతరం కావడంతో థాయ్ గ్రామస్తులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. పలు చోట్ల సహాయక శిబిరాలలో తలదాచుకుంటున్న జనం, గందరగోళం పరిస్థితుల వీడియోలు వెలుగులోకి వచ్చాయి. సరిహద్దు ప్రాంతాలలోని అత్యంత ప్రాచీన పురాతన ఆలయాలు, కట్టడాల గురించి తరచూ సాయుధ ఘర్షణలు జరగడం పరిపాటి అయింది. ప్రత్యేకించి 9వ శతాబ్దానికి చెంది ప్రీహ్ విహార్ గురించి 500 కిలోమీటర్ల దూరం సరిహద్దుల వెంబడి అప్రకటిత ఘర్షణలు జరగడంతో ఆగ్నేయాసియా ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి.

## మణిపుర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు..

మణిపుర్‌లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 13న అక్కడి ముఖ్యమంత్రిగా కొనసాగుతోన్న బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. ఈ క్రమలోనే రాష్ట్రంలో పాలన రద్దు కాగా.. అప్పటి నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మణిపుర్లో శాంతి భద్రతలు దిగజారడం, రెండు తెగల మధ్య ఘర్షణలు, పరస్పర ద్వేషాలు తీవ్రరూపం దాల్చడంతో రాష్ట్రపతి పాలనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతుండటంతో తాజాగా కేంద్రం మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో విషయంపై తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, సభకు అందుకు ఆమోదం తెలిపింది. తాజాగా పరిణామంతో మణిపుర్ మరో ఆరు నెలల పాటు రాష్ట్రపతి పాలన కొనసాగనుంది. అందుకు సంబంధించి రాష్ట్రపత్రి కార్యాలయం నుంచి నోటిఫికేషన్ వెలువడింది. ఫిబ్రవరి 2026 వరకు మణిపూర్ రాష్ట్రం ప్రెసిడెంట్ రూల్‌లో ఉండనుంది.

# చక్కని ఆరోగ్యం

## వీళ్లకు కొబ్బరి నీళ్లు విషం కంటే డేంజర్..!

కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వేసవి అయినా, శీతాకాలమైనా, ఉదయం ఖాళీ కడుపుతో లేదా రోజులో ఏ సమయంలోనైనా కొబ్బరి నీళ్లు తాగడం ఏ సీజన్‌లోనైనా ఆరోగ్యకరమైనదిగా నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ఇందులో లభించే విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, రాగి, భాస్వరం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. దీంతో పాటు కొబ్బరి నీళ్ల వినియోగం చర్మం, జుట్టుకు కూడా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండిన కొబ్బరి నీళ్ళు తాగడం కొంతమందికి హానికరం కావచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అలాంటి వారిలో ముఖ్యంగా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదని చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని మూత్రపిండాలు ఫిల్టర్ చేయలేవు. డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరి నీళ్ళు తీసుకోకూడదు. కొబ్బరి నీళ్ళలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అందులో ఉండే కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. అటువంటి పరిస్థితిలో దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కొంతమందికి కొబ్బరి నీళ్లతో అలెర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటివాళ్లకు కొబ్బరి నీళ్ల వల్ల చర్మంపై దురద, ఎరుపుదనం కలుగుతుంది. అందువల్ల, కొబ్బరి నీళ్ళు తాగిన తర్వాత వాపు లేదా అలాంటి సమస్య ఉన్నవారు దీనిని తినకూడదు. కొంతమందికి కొబ్బరి లేదా కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు కొబ్బరి నీళ్లు తాగడం హానికరం. కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ, చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన సందర్భాల్లో అనాఫిలాక్సిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మీకు కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ ఉంటే, దూరంగా ఉండటమే మేలు. అధిక రక్తపోటు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదు. అందులో ఉండే పొటాషియం బీపీ మందులతో కలిపితే హాని కలుగుతుంది. అలాగే, లో బీపీ ఉన్నవారు కూడా కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు. కొబ్బరి నీళ్లు తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గుతుంది. ఇది తలతిరగడం, అలసట, మూర్ఛ వంటి సమస్యలకు దారితీస్తుంది. అందుకే లోబీపీ సమస్యతో బాధపడేవారు కొబ్బరి నీళ్లు తాగకండి.



## పసుపు పాలు ఎప్పుడు తాగాలి..?



పసుపు కలిపిన పాలు చాలా కాలంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తున్నారు. ఎందుకంటే.. పసుపులోని కుర్కుమిన్ అనే ముఖ్యమైన పదార్థం శరీరానికి అనేక రకాలుగా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. పసుపు పాలను రోజువారీ జీవితంలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. పసుపు పాలు వ్యాధినిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పసుపులోని కుర్కుమిన్ శరీరానికి శక్తిని, రోగనిరోధక శక్తిని ఇచ్చే లక్షణాలను కలిగి ఉంటుంది. యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన పసుపును పాలల్లో కలిపి తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణకోశ సమస్యలు, గ్యాస్, అసిడిటీ వంటి వాటిని నివారించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి పాలల్లో పసుపు కలిపి తాగడం మంచిది. పసుపులో ఉండే కుర్క్యుమిన్ మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. పసుపు పాలు తాగడం ద్వారా మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. పాలల్లో పసుపు కలిపి తాగడం.. ఎముకలు, కండరాల ఆరోగ్యానికి మంచిది. రాత్రిపూట పాలల్లో పసుపు కలిపి తాగడం వల్ల నిద్రలేమి సమస్య దూరం అవుతుంది. పసుపు పాలు తాగడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆయుర్వేదం ప్రకారం ఈ పాలని రాత్రుళ్ళు తాగటం బెటర్ అంటారు. దీంతో శరీరానికి విశ్రాంతి లభిస్తుందని చెబుతున్నారు. రాత్రుళ్లు పసుపు పాలు తాగటం వల్ల హాయిగా నిద్రపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే ఉదయం తాగితే వేరే లాభాలు ఉంటాయి. పసుపు పాలు ఉదయం తాగితే యాంటీ ఆక్సిడెంట్స్ అందుతాయి. మానసిక స్థితి మెరుగవుతుంది. ఈ గోల్డెన్ మిల్క్ తాగటం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. అలానే యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జీర్ణశక్తిని పెంచుతాయి. రాత్రి పడుకునే ముందు పసుపు పాలు తాగితే మీకు మంచి నిద్ర పడుతుంది. శరీరానికి తగినంత ఉన్నప్పుడు బాడీ తనంతట తానే రిపేర్ చేసుకుంటుంది. దీంతో కండరాలు, ఎముకల నొప్పి, వాపు నుంచి రిలాక్స్ అవ్వొచ్చు. బ్రెయిన్ మరింత రిలాక్స్ అవుతుంది. దీంతో మీ జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

## బాదం పప్పులను రాత్రినీళ్లలో నానపెట్టి.. ఉదయాన్నే తొక్కతీసి తింటున్నారా..?

బాదంలో ఎన్నో అద్భుత గుణాలు ఉన్నాయి. ఇందులో హెల్దీ ఫ్యాట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. రోజూ బాదం తింటే చాలా లాభాలున్నాయి. అందుకే బాదం పప్పులను చాలా మంది నేరుగా తినేస్తుంటారు. మరికొందరు రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే పొట్టు తీసి తింటూ ఉంటారు. ఇలా తింటే వీటిలో ఉండే పోషకాలు రెట్టింపయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. బాదం తింటే బాడీలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. హెల్దీ వెయిట్‌తో పాటు ఎముకలు బలంగా మారతాయి. బ్రెయిన్ ఆరోగ్యంగా ఉంటుంది. అందుకోసం బాదంని ఎలా తినాలో తెలుసుకోవడం మంచిది. నానబెట్టిన తర్వాత బాదం పప్పును తినవలసిన అవసరం లేదని పోషకాహార నిపుణులు అంటున్నారు. బాదం పప్పును నానబెట్టడం వల్ల ఫైటిక్ యాసిడ్ తగ్గుతుంది. ఫైటిక్ యాసిడ్‌లో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ , క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయి.

మీరు నానబెట్టిన బాదం పప్పులో ఫైటిక్ యాసిడ్ ఉండదు. ప్రస్తుత రోజుల్లో చాలా మంది తరచుగా నానబెట్టిన బాదం పప్పును తినడానికి ముందు తొక్కను తొలగిస్తారు.



అయితే బాదం తొక్కలో పోషకాలు కూడా నిండి ఉంటాయి. బాదం తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు మొదలైనవి ఉంటాయి. ఇవి శరీరం నుండి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు బాదం పప్పును నానబెట్టకుండా చిరుతిండిగా తినవచ్చు. మీరు వాటిని తినడంలో ఇబ్బంది ఉంటే, బాదం పప్పును నానబెట్టి, తొక్క తీయకుండా తినండి. బాదం పొట్టులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. గుప్పెడు బాదం పప్పుల్లో 4–5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది డైజెషన్‌కు చాలా అవసరం. అంతేకాదు, ఫైబర్ కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంచి, బరువు తగ్గేలా చేస్తుంది. బాదం పొట్టులో ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీర కణాలను డ్యామేజ్ చేసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. విటమిన్ Eతో కలిసి ఇవి మరింత బలంగా పనిచేసి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. బాదం పొట్టులో టానిన్లు ఉంటాయి. ఇవి మనం తినే ఆహారంలోని పోషకాలు శరీరం బాగా గ్రహించేలా చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచి, బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి కూడా ఇవి అవసరమవుతాయి. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. పొట్టు తీసిన బాదం పప్పుల కంటే, పొట్టుతో తిన్న బాదం పప్పులే కొలెస్ట్రాల్ తగ్గించడంలో బాగా పనిచేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి.

## కచ్చితంగా తినాల్సిన కూరగాయ ఇది

వర్షాకాలం ప్రారంభం కాగానే మార్కెట్లలో, రోడ్ల పక్కన బోడకాకరకాయలు విరివిగా కనిపిస్తాయి. కొందరు వీటి ధర ఎక్కువని కొనడానికి వెనకాడుతుంటారు. కానీ, ఈ కూరగాయలో ఉండే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే మాత్రం అస్సలు వదులుకోరు. ముఖ్యంగా యువత వీటిని తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. బోడకాకరకాయలో చికెన్, మటన్ కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వర్షాకాలంలో విరివిగా లభించే బోడకాకరకాయ కేవలం రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన జంటలకు ఇది ఒక వరమని నిపుణులు చెబుతున్నారు. విటమిన్లు, మినరల్స్ సమృద్ధి: బోడకాకరకాయలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల జీవక్రియలు సమర్థవంతంగా పనిచేస్తాయి. ఇది రక్త ప్రసరణలో అడ్డంకులను తొలగిస్తుంది. జుట్టు రాలడం, చర్మంపై ముడతలు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. మానసిక ప్రశాంతత: కొత్తగా పెళ్లయిన జంటలకు బోడకాకరకాయ ఒక వరం లాంటిది. ఇందులో ఒత్తిడిని, టెన్షన్‌ను దూరం చేసే కారకాలున్నాయి. ఇది ఆందోళనను నిరోధించి, మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది. అందుకే వర్షాకాలంలో దీనిని తప్పకుండా తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. శరీర శుద్ధి: బోడకాకరకాయలను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలు మలం, మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. ఇది శరీరాన్ని శుభ్రపరుస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ: రక్తపోటు (బీపీ), మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో కూడా ఇది సహాయపడుతుంది. అందుకే ఖరీదైనప్పటికీ, బోడకాకరకాయలను మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిదని అంటారు. చర్మ, ఋతుక్రమ సమస్యలు: దీని రసం, వేపుడు వంటివి చర్మంపై మొటిమలు, దద్దుర్లు, అలర్జీలను నిరోధిస్తాయి. అలాగే, ఋతుక్రమ సమయంలో కడుపు నొప్పితో బాధపడేవారికి ఇది తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. బోడకాకరకాయను కూరగా, జ్యూస్‌గా లేదా వేపుడుగా ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి మంచిదే. ఈ వర్షాకాలంలో ఈ పోషకవిలువలున్న కూరగాయను మీ ఆహారంలో భాగం చేసుకోండి.



## 7 వేల అడుగులు నడిస్తే చాలు..



వేగవంతమైన జీవితంలో, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఒక పెద్ద సవాలుగా మారింది. చెడు జీవనశైలి, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల నిరాశ, చిత్తవైకల్యం వంటి తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, ఒక సాధారణ అలవాటు మీ శరీరాన్ని, మనస్సును చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. డిప్రెషన్ అనేది ఒక మానసిక ఆరోగ్య సమస్య. ఈ సమయంలో ఎంతటి నిర్ణయాలను అయినా తీసుకోవడానికి వెనకాడరు. డిమెన్షియా అనేది మెదడు సామర్థ్యం తగ్గడం. దీనిలో జ్ఞాపకశక్తి, ఆలోచన, నిర్ణయం తీసుకునే సామర్థ్యం ప్రభావితమవుతాయి. ఈ వ్యాధులు ఎక్కువగా జీవనశైలి లోపం, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారం, పెరుగుతున్న వయస్సు వల్ల సంభవిస్తాయి. క్రమం తప్పకుండా నడవడం శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. మెదడును చురుగ్గా చేస్తుంది. ఇది ఈ వ్యాధుల ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తుంది. డిప్రెషన్ , డిమెన్షియాతో బాధపడుతున్న వ్యక్తి మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా నష్టపోతాడు. డిప్రెషన్ నిద్ర సమస్యలు, ఆకలి లేకపోవడం, బలహీనమైన రోగనిరోధక శక్తి, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. అదే సమయంలో డిమెన్షియా క్రమంగా మెదడు పనితీరును తగ్గిస్తుంది. ఒక వ్యక్తి రోజువారీ పనులను గుర్తుంచుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం కష్టతరం చేస్తుంది. ఇటువంటి పరిస్థితిలో సకాలంలో జాగ్రత్త తీసుకోకపోతే ఈ వ్యాధులు ఒక వ్యక్తి జీవిత నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. కాబట్టి రోజూ 7000 అడుగులు నడవడం వంటి చిన్న అలవాట్లు ఈ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇది శరీరానికి మెరుగైన ఆక్సిజన్ సరఫరాను, మంచి రక్త ప్రసరణను, హార్మోన్ల సమతుల్యతను నిర్వహిస్తుంది. మీరు రోజూ 7000 అడుగులు నడిచినప్పుడు, శరీరంలో ఎండార్ఫిన్లు, సెరోటోనిన్ వంటి సంతోషకరమైన హార్మోన్ల స్థాయి పెరుగుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. దీనితో పాటు క్రమం తప్పకుండా నడవడం వల్ల మెదడు కణాలు చురుగ్గా ఉంటాయి. న్యూరాన్ల మధ్య సంబంధం బలపడి.. ఇది చిత్తవైకల్యం వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. నడక నిద్ర నాణ్యతను మెరుగుపరిచి.. ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది బరువును నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ప్రతిరోజూ 7000 అడుగులు నడిచే అలవాటును అలవర్చుకోవడం వల్ల మానసిక స్థితి, జ్ఞాపకశక్తి మెరుగుపడటమే కాకుండా, వయస్సుతో పాటు మనస్సును కూడా షార్ప్‌గా ఉంచుతుంది.

## యాపిల్ విత్తనాలు తినేస్తున్నారా?

కొందరు యాపిల్ పండ్లను తినేటప్పుడు తొక్క తీసి లోపల ఉన్న విత్తనాలను కూడా తొలగించి తింటారు. కానీ కొంతమంది ఆ విత్తనాలను కూడా కలిపి తినేస్తుంటారు. యాపిల్ విత్తనాలు తినడం వల్ల అనేక సమస్యలకు దారితీస్తుందని నిపుణులు చెబుతారు. యాపిల్ గింజల్లో సాధారణంగా అమిగ్డాలిన్ అనే విషపూరిత సమ్మేళనం ఉంటుంది. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల పలు వ్యాధులకు దూరంగా ఉంచవచ్చని వైద్యులు చెబుతుంటారు. యాపిల్ పండులో అనేక రకాల పోషకాలు ఉంటాయి.

ఇందులో లభించే విటమిన్లు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. కొందరు ఆపిల్స్‌ను తొక్క తీసి లోపల ఉన్న విత్తనాలను తొలగించి తింటారు. కానీ కొంతమంది ఆ విత్తనాలను కూడా కలిపి తినేస్తుంటారు. యాపిల్ విత్తనాలు తినడం వల్ల అనేక సమస్యలకు దారితీస్తుందని నిపుణులు చెబుతారు. ఆపిల్ గింజల్లో సాధారణంగా అమిగ్డాలిన్ అనే విషపూరిత సమ్మేళనం ఉంటుంది. ఆపిల్ గింజలను తిన్నప్పుడు, అమిగ్డాలిన్ శరీరంలో హైడ్రోజన్ సైనైడ్‌గా మారుతుంది. ఇది శరీరానికి చాలా హానికరం. అందుకే పెద్ద మొత్తంలో ఆపిల్ గింజలను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అమిగ్డాలిన్ ఎక్కువగా ఆపిల్, బాదం, ఆప్రికాట్లు, పీచెస్, చెర్రీస్ మొదలైన పండ్లలో కనిపిస్తుంది. ఇది శరీర కణాలకు ఆక్సిజన్ చేరకుండా నిరోధిస్తుంది. అంతే కాదు చిన్న మొత్తంలో సైనైడ్ కూడా శరీరానికి స్వల్పకాలిక నష్టాన్ని కలిగిస్తుంది. ఇది తలనొప్పి, గందరగోళం, అలసట, బద్ధకం వంటి సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో పెద్ద మొత్తంలో సైనైడ్ చేరితే అధిక రక్తపోటు, స్ట్రోక్, మూర్ఛ వంటి తీవ్రమైన సమస్యలు సంభవించవచ్చు. కొన్నిసార్లు ఇది కోమా, మరణానికి కూడా దారితీస్తుంది.

అమిగ్డాలిన్ ప్రాణాంతకం కాకపోయినా ఇది శరీరానికి హానికరం. అందుకే చిన్న పిల్లలకు యాపల్ ఇచ్చినప్పుడు విత్తనాలను తొలగించాలి.



# సినిమా



## కింగ్‌డమ్ మూవీ..
## ఏపీలో టికెట్ ధరల పెంపునకు అనుమతి

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ యాక్షన్ చిత్రం కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రం జూలై 31న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమాలో విజయ్ సరసన భాగ్యశ్రీ బోర్సే కనిపించనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ సినిమా టికెట్ రేట్ల పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతులిచ్చింది. సినిమా విడుదల రోజు నుంచి పది రోజుల వరకు ధరలు పెంచుకోవచ్చని ఆదేశాలిచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.75 అదనంగా వసూలు చేసేందుకు అనుమతులు జారీ చేసింది. కాగా.. ఈరోజు రిలీజైన పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లుకు భారీగా ధరలు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే.



## బాబాయ్ సినిమాను పట్టించుకోని రామ్ చరణ్!

పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన చిత్రం హరిహర వీరమల్లు. దాదాపు ఐదేళ్లపాటు షూటింగ్ చేసిన ఈ సినిమా ఎట్టకేలకు జూలై 24న థియేటర్లలో విడుదలైంది. ఎప్పటి నుంచి ఈ చిత్రం కోసం నిరీక్షించిన అభిమానులు భారీగానే ఆశలు పెట్టుకున్నారు. బాక్సాఫీస్ బద్దలవుతుందని రిలీజ్‌కు ముందు హల్‌చల్ చేశారు. కానీ తొలి ఆట నుంచే ఊహించని విధంగా ఫ్యాన్స్ నిరాశకు గురయ్యారు. ఉత్సాహంగా థియేటర్‌కు వెళ్లిన అభిమానులు.. బయటికి వచ్చేటప్పుడు మాత్రం ఆ జోష్ కనిపించలేదు. దీంతో తొలిరోజే వీరమల్లుకు పెద్ద షాక్ తగిలినట్లే అర్థమవుతోంది. అయితే హరిహర వీరమల్లు రిలీజ్ కావడంతో మెగా హీరోలంతా పవన్ కల్యాణ్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మెగా హీరోల్లో వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ ట్వీట్ చేస్తూ సినిమా సక్సెస్ కావాలంటూ ట్వీట్ చేశారు. వీరితో పాటు పలువురు టాలీవుడ్ తారలు వీరమల్లు చిత్రం రిలీజ్ వేళ మద్దతుగా పోస్టులు పెట్టారు. అయితే మెగా హీరో, చిరంజీవి తనయుడు రామ్ చరణ్ మాత్రం బాబాయ్ సినిమా రిలీజ్‌కు ముందు ఎలాంటి పోస్ట్ చేయలేదు. ట్రైలర్ రిలీజ్ రోజు మాత్రమే పోస్ట్ పెట్టిన చెర్రీ.. హరిహర వీరమల్లు విడుదలకు ముందు ఎలాంటి విషెస్ చెప్పలేదు. దీంతో బాబాయ్ సినిమాకు చెర్రీ పోస్ట్ పెట్టకపోవడంపై నెటిజన్స్ చర్చించుకుంటున్నారు. మరోవైపు పెద్ది సినిమాతో బిజీగా ఉండడం వల్లే కుదరక పోయి ఉండొచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా బాబాయ్ చిత్రానికి మెగా హీరో రామ్ చరణ్ సపోర్ట్ చేయకపోవడం గమనార్హం.

## చాలా ఆసక్తిగా ఉన్నా..
## పెళ్లిపై మృణాళ్ ఠాకూర్ కామెంట్స్ వైరల్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ మృణాళ్ ఠాకూర్ ఈ భామ ప్రస్తుతం టాలీవుడ్ హీరో అడివిశేష్ నటిస్తోన్న డెకాయిట్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు బాలీవుడ్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నటిస్తోన్న సన్ ఆఫ్ సర్దార్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ప్రొఫెషనల్‌గా బిజీగా ఉన్న ఈ సుందరి తన వ్యక్తిగత జీవితం గురించి చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏంటీ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసింది పెళ్లి విషయమా.. ఏంటని ఆలోచిస్తున్నారా..? అయితే మీరనుకుంటున్నది నిజమే. కపిల్ శర్మతో చేసిన మృణాళ్ ఠాకూర్ చిట్‌చాట్‌లో ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించింది. తాను పెళ్లి చేసుకోవడం, పిల్లలను కనే విషయంలో చాలా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించింది మృణాళ్ ఠాకూర్. అంతేకాదు తల్లి కావడం తనకు ఎప్పటి నుంచో ఉన్న కల అని కూడా చెప్పుకొచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం పెళ్లికి సంబంధించి ఎలాంటి ప్లాన్ లేదని.. ప్రస్తుతానికి ఫోకస్ అంతా కెరీర్‌పైనే పెట్టానని స్పష్టం చేసింది. ఇక నిజాయితీ తన మనసులో మాట బయటపెట్టిన మృణాళ్ ఠాకూర్‌పై అంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. షనీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న డెకాయిట్ డిసెంబర్ 25న విడుదల కానుంది. డెకాయిట్ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్‌లో మృణాల్ ఠాకూర్ ఓ చేత్తో స్టీరింగ్ తిప్పుతూ.. మరోచేతిలో పిస్టోల్ పట్టుకొని కనిపిస్తుంది. పక్కనే అడివి శేష్ సిగరెట్ వెలిగిస్తున్నాడు. హీరోహీరోయిన్లిద్దరూ ఏదో మిషన్‌లో పాల్గొంటున్నట్టుగా ఉన్న ఈ పోస్టర్ డెకాయిట్‌లో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మృణాళ్ ఠాకూర్ మరో నాలుగు సినిమాలను కూడా లైన్‌లో పెట్టింది.

## నాన్న ప్రతిరూపం మా తారకరాముడు..!
## అభిమానుల కళ్లు చెమ్మగిల్లేలా చేస్తున్న వీడియో



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ త్వరలోనే వార్2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి వార్ 2 సినిమాలో నటిస్తున్నారు ఎన్టీఆర్. ఈ సినిమాతో పాటు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే దేవర 2లోనూ నటిస్తున్నారు ఎన్టీఆర్. కాగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పుడు ఓ వీడియోను సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు. ఎన్టీఆర్ తండ్రి హరికృష్ణకు సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోలో హరికృష్ణను చూసిన నందమూరి ఫ్యాన్స్ అచ్చం ఎన్టీఆర్ లానే ఉన్నారు అంటూ తెగ మురిసిపోతున్నారు. అలాగే కొంతమంది ఎమోషనల్ కామెంట్స్ చేస్తున్నారు.

సోషల్ మీడియాలో హరికృష్ణకు సంబంధించిన ఓ పాత వీడియో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోలో హరికృష్ణ నవ్వుతూ మీడియాతో మాట్లాడుతూ కనిపించారు. ఈ వీడియాలో హరికృష్ణ.. అచ్చం జూనియర్ ఎన్టీఆర్ లానే ఉన్నారు. దాంతో నందమూరి అభిమానులు ఈ వీడియాను నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు. హరన్నను చూస్తుంటే తారక్ అన్నాను చూసినట్టే ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు అభిమానులు. హరికృష్ణ హీరోగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు. హరికృష్ణ ఓ రోడ్డు ప్రమాదంలో కన్ను మూసిన విషయం తెలిసిందే.. 2018, ఆగస్టు 29 న జరిగిన రోడ్డు ప్రమాదంలో హరికృష్ణ కన్నుమూశారు. ఉదయం 4:30గంటలకు హైదరాబాదు నుండి మరో ఇద్దరు వ్యక్తులతో కలసి స్వయంగా కారు నడుపుతూ కావలిలో జరగబోయే ఒక పెళ్ళికి వెళ్తున్న సమయంలో కారు అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదం జరిగినపుడు కారు పలుసార్లు పల్టి కొట్టడం వలన తీవ్రగాయాలలైన హరికృష్ణను నార్కట్‌పల్లి లోని కామినేని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు, అయినా ఫలితం లేకపోయింది.

## స్టార్ నటులు లేకుండా
## వారం రోజుల్లో రూ.150 కోట్లు..
## బాలీవుడ్‌లో 'సైయారా' సంచలనం

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటువంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీమ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.



# ఆరు నూరైనా.. మూడేళ్లలో అమరావతి పూర్తి

**అమరావతి** రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు.. .ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ - 1,టైప్ -2,గ్రూప్- డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు...అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు మంత్రి...ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత టెండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై,ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం... ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి. నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం... వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం...వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది... మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు రోడ్లు,తాగునీరు, డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది.. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి... ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురానున్నాయి... అలాగే ఈ రెండు యూనివర్శిటీలు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటుచేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ.

### సింగపూర్ ప్రభుత్వాన్నీ వేధించిన వైసీపీ

గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014%-%19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం.. దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి...సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయని వెల్లడించారు.

# పీ-4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు.



### ప్రజా భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ

ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ-4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు.

### ఈ మెయిళ్లతో సంప్రదింపులు

కార్పొరేట్ కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించొచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు లైబ్రరీలు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చునన్నారు. నిర్మాణాలు, మెటీరియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు

# విశాఖ రైల్వే జోన్ పనులు షురూ...

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే జోన్ ఏర్పాటులో మరో ముందడుగు పడింది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. జోన్ పరిధి, డివిజన్లు, సిబ్బంది, ఇతర వివరాలతో కూడిన నివేదికను రైల్వే బోర్డుకు పంపగా.. పరిశీలించి కొన్ని మార్పులతో ఆమోదం తెలిపింది. ఈ మేరకు దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జోన్ సరిహద్దులు, డివిజన్లు, సిబ్బంది వివరాలతో కూడిన డీపీఆర్‌ను ఆమోదించింది. రైల్వే బోర్డు కొన్ని ప్రతిపాదనలను తిరస్కరించగా.. కొత్తగా పోస్టులు సృష్టించకూడదని, ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించింది.దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆస్తులు, సిబ్బందిని కొత్త జోన్‌కు బదిలీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రైల్వే బోర్డు.. నీ తూర్పు కోస్తా రైల్వే, దక్షిణ మధ్య రైల్వే జోన్ల పరిధిలోని సిబ్బంది, ట్రాక్ మెషీన్లు బదిలీ చేయడానికి అంగీకరించలేదు. జోన్‌కు సంబంధించి విశాఖపట్నంలో చేపట్టబోయే సివిల్ పనుల కోసం మరో రూ.200 కోట్లు కావాలని డీపీఆర్‌లో కోరారు. వెంటనే ప్రతిపాదనలు పంపితే.. వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రైల్వే బోర్డు ముడసర్లోవలో హెల్త్ యూనిట్ ఏర్పాటును తిరస్కరించింది.. కొత్తగా జీఎం పోస్టు మినహా ఇతర పోస్టులు సృష్టించకూడదని తేల్చి చెప్పింది. రైల్వే బోర్డు గుణుపూర్-పర్లాఖెముండి సెక్షన్, నౌపడ-గుణుపూర్ లైన్‌ను.. గుణుపూర్-తేరుబలి కొత్త లైన్ పూర్తయ్యే వరకు విశాఖపట్నం




డివిజన్‌లో ఉంచాలనే ప్రతిపాదనకు నో చెప్పింది.రైల్వే బోర్డు విశాఖపట్నం డివిజన్‌కు అవసరమైన సిబ్బంది కోసం (అధికారులు, సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడే కేటాయిస్తామని, ఫీల్డ్ సిబ్బందిని మాత్రమే విభజిస్తారు) డీపీఆర్‌లో చేసిన ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలో రైల్వే అధికారులు నివాసం ఉండేందుకు అవసరమైన అద్దెకు తీసుకునే ఇళ్లకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలి అని రైల్వే బోర్డు సూచనలు చేసింది. మొత్తం మీద రైల్వే బోర్డు విశాఖపట్నం రైల్వే జోన్‌కు సంబంధించిన డీపీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలోనే మిగిలిన పనులు మొదలవుతాయంటున్నారు.

# రోజా నోరు తెస్తున్న తంటా

**తిరుపతి :** వైసీపీకి మాజీ మంత్రి రోజా లాంటి వారు అస్సెట్ అవుతారనుకుంటే భారంగా మారుతున్నారు. బరువుగా పార్టీకి తయారవుతున్నారు. అరెస్ట్ లతో కాస్తో కూస్తో వైసీపీకి సానుభూతి లభిస్తుందని భావిస్తే, రోజా లాంటి వారితో ఉన్నదంతా తుడిచిపెట్టుకుపోతుంది. రోజా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగానే కాదు.. సాధారణ జనానికి కూడా మంట తెప్పిస్తున్నాయి. రోజా లాంటి నేతల నోళ్లను కొన్నాళ్లపాటు అదుపులో పెట్టకపోతే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ తీరని నష్టం జరుగుతుందన్న విశ్లేషణల్లో వాస్తవముంది. రోజా నోటికి ప్లాస్టర్ వేయాలని సొంత పార్టీ నేతలే కోరుతున్నారంటే ఆమె ఏ రేంజ్ లో మాట్లాడిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జగన్ ఇటువంటి నేతల విషయంలో సీరియస్ డెసిషన్ తీసుకోవాలంటున్నారు ఆర్కే రోజాపై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టాల్సిందే. అయితే ఆ వ్యాఖ్యలతో వచ్చిన సానుభూతిని రోజా తన వ్యాఖ్యలతో తనకు తానే చెరిపేసుకున్నారు. పార్టీని కూడా డ్యామేజ్ చేశారు. నగరిలో నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొన్న రోజా రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గాలిలో గెలిచిన గాలిగాళ్లే ఎక్కువైపోయారంటూ విమర్శలు చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ వీకెండ్ నాయకులు అని ఫైర్ అయ్యారు. ఒక్కరు కూడా ప్రజల దగ్గరికి వెళ్లి వాళ్ల కష్టం ఏంటో అడగరని రోజా అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీడీపీ, జనసేన నేతలు అమెరికా పారిపోవాలని చెప్పారు. చంద్రబాబు డబ్బులు ఎక్కువగా ఇస్తున్నారని అందుకే పవన్ కళ్యాణ్‌కు పిచ్చి బాగా ముదిరిపోయిందంటూ ఆరోపించారు... రాష్ట్రంలో గాలిలో గెలిచిన గాలిగాళ్లు ఎక్కువైపోయ్యారు. ఇప్పుడే హైదరాబాద్‌కు పారిపోయే వాళ్లు.. రేపు జగనన్న ప్రభుత్వం వస్తే వీళ్లు హైదరాబాద్ కాదు.. అమెరికాకు పారిపోతారంటూ రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీని ఖచ్చితంగా ఇబ్బది పెట్టేవే. ఆ రోజు మిమ్మల్ని కాపాడటానికి ఎవ్వరు ఉండరని, వీళ్లని నమ్మితే ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లని మీరు టార్చర్ పెట్టినా.. కేసులు పెట్టించినా.. కొట్టినా.. దానికి 100 రెట్లు మీకు వడ్డీతో కూడా తిరిగి ఇచ్చేస్తామంటూ రోజా చేసిన హెచ్చరికలతో కాస్తో కూస్తో వైసీపీ నేతల వరస అరెస్ట్ లతో వచ్చిన సానుభూతి పోయిందని అంటున్నారు. రోజాకు ఆవేశం తప్ప ఆలోచన లేదని, సినీ రంగం నుంచి రావడంతో డైలాగులు ఆకట్టుకునేలా అనిపించినా అవి మాత్రం వచ్చే ఓట్లను రాకుండా చేస్తాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## సింగపూర్‌లో చంద్రబాబుకు ఏం పని?

-మొదటిపేజీ తరువాయి

గత ఆరు త్రైమాసికాలుగా రూ.4,200 కోట్లు బకాయిపడ్డారు. ఏ మాత్రం బాధ్యత లేకుండా చంద్రబాబు, లోకేష్ వ్యవహరిస్తున్నారు. పేద విద్యార్థులు గొప్ప చదువులు చదవడం చంద్రబాబుకు ఇష్టం ఉండదు. వసతి దీవెన కింద ఇవ్వాల్సిన నిధులను కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం విద్యా రంగానికి వేల కోట్లు ఖర్చు చేసి సంస్కరణలు తెచ్చారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం వాటిని సర్వనాశనం చేసింది. "ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగ్గొట్టటానికి రకరకాల కొర్రీలు పెట్టారు. లోకల్, నాన్ లోకల్ అంటూ కొత్త కొర్రీలు పెట్టారు. చదువుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్తే నాన్‌లోకల్ అంటారా?. ఇంతకంటే దారుణం ఇంకేమైనా ఉంటుందా?. జులై 10 నాటికి విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు" అంటూ శైలజానాథ్ దుయ్యబట్టారు.

## చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?

ఇంటర్నెట్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు? అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. 'చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండి' అని డిమాండ్ చేశారు వైఎస్ షర్మిల.

## సారథ్యం పేరిట ఏపీ వ్యాప్తంగా జిల్లాల పర్యటన

**విజయవాడ:** ఈ నెల 27 నుంచి సారథ్యం పేరిట ఏపీ వ్యాప్తంగా జిల్లాల పర్యటన ప్రారంభిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఆగస్టు 13 వరకు మూడు విడతల్లో తొలిదశ పర్యటన చేపడుతున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రచార సామగ్రిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఆ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాల్లో బాధ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. తీగ లాగితే డొంక కదిలినట్లుగా మద్యం కుంభకోణంలో ఒక్కొక్కరు బయటకు వస్తున్నారన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాజధాని నుంచి అన్ని ప్రాంతాలకు అనుసంధానం ఉండేలా రహదారులు, రైల్వే కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ కోసం రూ.30 వేల కోట్ల వరకు నిధులను కేంద్రం ప్రభుత్వం ఖర్చు చేయబోతోందన్నారు. ఇటీవల తన దిల్లీ పర్యటనలో పార్టీ సంస్థాగత అంశాలు, ఆలోచనలతోపాటు రాష్ట్రానికి మంజూరైన ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా కేంద్ర మంత్రులతో చర్చించినట్లు తెలిపారు. నరసాపురం ప్రాంతంలో అగ్రికామర్స్ హబ్ కోసం గతంలో రూ.వంద కోట్లు ఇచ్చినా అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మళ్లీ అగ్రికామర్స్ హబ్ పునః ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లోనూ సాంకేతికతను అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.

## అందరిలో చైతన్యం నింపేలా...



-మొదటిపేజీ తరువాయి

దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని...మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు:

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.

A


DOMESTIC & INTERNATIONAL
FLIGHT TICKET
Easy Booking
Best Discounts
Get Your Tickets Now
USA
CAN
UK
AUS
Germany
France
UAE
Trusted Airline Partnerships
Competitive Pricing & Flexible Booking
CELL: +91 6301726400
GradsUniverse
INTERNATIONAL EDUCATION CONSULTANCY
RTC X Roads, Hyderabad